ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా రిపబ్లిక్ ప్రతి అక్షరం ప్రజల కోసం RNI No:/2023/87888

తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు , జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.

ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -95 పేజీలు - 08 వెల - 06/-

బుధవారం 16 జులై 2025

# ముగిసిన శుభాంశు రోదసీయాత్ర

## క్షేమంగా భూమ్మీదకు చేరుకున్న భారత వ్యోమగామి ప్రధాని మోడీ తదితరుల శుభాకాంక్షలు



కాలిఫోర్నియా,**జూలై 15 రిపబ్లిక్ న్యూస్:-** భారత వ్యోమగామి శుభాంశు శుక్లా రోదసీయాత్ర ముసిగింది. ఆయన తిరగి క్షేమంగా భూమ్మీదకు చేరుకున్నారు. యాక్సియం-4 మిషన్‌లో భాగంగా అంతరిక్ష పరిశోధన కేంద్రం ఐఎస్ఎస్‌కి వెళ్లిన భారత వ్యోమగామి శుభాంశు శుక్లా తిరిగి భూమిపైకి చేరుకున్నారు. అంతరిక్షంలో ఆయన 18 రోజులు గడిపారు.

2లో

# భారత్‌లో టెస్లా

## ముంబైలో తొలి షోరూమ్ ప్రారంభం -ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న సీఎం ఫడ్నవీస్



2లో



# భూసేకరణ అడ్డుకోండి

## జగన్‌ను కలిసిన కరేడు గ్రామ రైతులు..

### కరేడు భూముల్లో సోలార్ పరిశ్రమ

### ఇటీవలే భూసేకరణకు నోటిఫికేషన్ జారీ తీవ్రంగా వ్యతిరేకిస్తున్న రైతులు

అమరావతి**జూలై 15 రిపబ్లిక్ న్యూస్:-** నెల్లూరు జిల్లా ఉలవపాడు మండలం కరేడు గ్రామంలో తమ సారవంతమైన భూములను ఇండోసోల్ ప్రైవేట్ లిమిటెడ్‌కు కేటాయించడాన్ని నిరసిస్తూ ఆందోళన చేస్తున్న రైతులు మంగళవారం నాడు మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్‌ను కలిశారు. సస్యశ్యామలంగా, సుభిక్షంగా ఉండే తమ సంట భూములను సోలార్ పరిశ్రమకు ఇవ్వకుండా నిలుపుదల చేయాలని కోరుతూ జగన్‌కు వినతిపత్రం అందజేశారు. రైతుల సమస్యలను సావధానంగా విన్న జగన్, అన్నదాతలకు వైసీపీ ఎప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. వారి తరఫున ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి, భూముల పరిరక్షణకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. జగన్ ఇచ్చిన హామీతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. మిగతాది 2లో...



# పీవీ ఆర్థిక సంస్కరణలు చారిత్రాత్మకం

## :హిందీ మనం ఎందుకు నేర్చుకోవాలంటున్నారు...

### మరి పీవీ 17 భాషలు నేర్చుకుని గొప్పవాడు కాలేదా?: సీఎం చంద్రబాబు

### ఢిల్లీ పీవీ నరసింహారావు సంస్మరణలో ఏపీ సీఎం చంద్రబాబు

న్యూఢిల్లీ,**జూలై 15 రిపబ్లిక్ న్యూస్:-** మాజీ ప్రధాని పీవీ నరసింహారావు గొప్ప రాజనీతిజ్ఞుడని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. పివి తీసుకుని వచ్చిన ఆర్థిక సంస్కరణలు దేశానికి గేమ్ ఛేంజార్‌గా ఆర్థికరంగానికి ఊతంగా నిలిచాయని అన్నారు. దేశానికి అనేక రంగాల్లో పీవీ నరసింహారావు సేవలందించారు. ఆర్థిక సంస్కరణలు అంటే గుర్తొచ్చేది పివియేనని అన్నారు. లైసెన్స్‌రాజ్ నిబంధనల నుంచి దేశాన్ని బయటకు తెచ్చారు. 1990ల్లో దేశ ఆర్థిక వ్యవస్థ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంది. సరైన విధానాలు లేక అస్తవ్యస్తంగా ఉండేది. ఆ సమయంలో పీవీ దూరదృష్టితో ఆర్థిక విధానాలను అమలు చేశారు. ఆయన ప్రధాని అయ్యాక దేశ ఆర్థిక సంస్కరణలు కొత్తరూపు సంతరించుకుని గేమ్ ఛేంజర్‌గా మారాయి. పీవీ నరసింహారావు కృషితోనే ఐటీ విప్లవం వచ్చిందని చంద్రబాబు అన్నారు. ఉమ్మడి ఏపీ అభివృద్ధిలో ఆయన పాత్ర ఎంతో ఉందని చెప్పారు. 17 భాషలు నేర్చుకున్న పీవీ.. ప్రధాని, కేంద్రమంత్రి, సీఎంగా సేవలందించారని గుర్తుచేశారు. మిగతాది 2లో...



# విద్యార్థుల మరణాలకు రేవంత్ బాధ్యత వహించాలి: కేటీఆర్

## ఫుడ్ పాయిజనింగ్ కారణంగా వందకు పైగా విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారన్న కేటీఆర్ రేవంత్ ఒక్క సమీక్ష కూడా నిర్వహించలేదని విమర్శ



2లో

# అమిత్ షాతో భేటీ

## ఢిల్లీలో కేంద్ర హెూంమంత్రి అమిత్ షాను కలిసిన ఏపీ సీఎం చంద్రబాబు

### ఏపీకి మరింత ఆర్థిక సాయం అందించాలని విజ్ఞప్తి

ఢిల్లీ:**జూలై 15 రిపబ్లిక్ న్యూస్:-** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీలో కేంద్ర హెూంమంత్రి అమిత్ షాతో సమావేశమయ్యారు. ఈ భేటీలో రాష్ట్రానికి మరింత ఆర్థిక సహాయం అందించాలని చంద్రబాబు కేంద్రాన్ని కోరారు. రాష్ట్రం ఇంకా తీవ్ర ఆర్థిక వనరుల కొరతను ఎదుర్కొంటున్నందున, ఆర్థిక వ్యవస్థను తిరిగి గాడిన పెట్టడానికి కేంద్రం సహాయం అవసరమని ఆయన అమిత్ షాకు వివరించారు. ఈ భేటీ సందర్భంగా, చంద్రబాబు వివిధ ప్రాజెక్టులు మరియు అభివృద్ధి కార్యక్రమాలకు ఆర్థిక సహాయం ఆవశ్యకతను వివరించారు. రాష్ట్ర విభజన కారణంగా ఆంధ్రప్రదేశ్ ఎదుర్కొన్న ఆర్థిక నష్టాలను పరిగణనలోకి తీసుకోవాలని 16వ ఆర్థిక సంఘాన్ని కూడా ఆయన అభ్యర్థించారు. మిగతాది 2లో...





2లో

# భిన్నత్వంలో ఏకత్వమే మన విధానం

## జాతీయ సమగ్రత, భాషా సామరస్యం ముఖ్యం పవన్ హిందీ భాషా వ్యాఖ్యలపై జనసేన వివరణ

# బల్క్ డ్రగ్స్ రాజధానిగా హైదరాబాద్

### జీనోమ్ వ్యాలీలోని పరిశ్రమలు తెలంగాణకు గుర్తింపు తెచ్చాయన్న ముఖ్యమంత్రి

### దేశంలోని వ్యాక్సిన్లలో 33 శాతం జీనోమ్ వ్యాలీ నుంచే ఉత్పత్తి చేస్తున్నామని వెల్లడి

### ఇక్కడి వ్యాక్సిన్లను ప్రపంచ దేశాలకు సరఫరా చేశామన్న రేవంత్ రెడ్డి

హైదరాబాద్,**జూలై 15 రిపబ్లిక్ న్యూస్:-** ప్రపంచ బల్క్ డ్రగ్స్ రాజధానిగా హైదరాబాద్ రూపుదిద్దుకుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. జీనోమ్ వ్యాలీలోని పరిశ్రమలు తెలంగాణకే గుర్తింపును తీసుకొచ్చాయి. దేశంలోని వ్యాక్సిన్ల ఉత్పత్తిలో 33 శాతం కేవలం జీనోమ్ వ్యాలీ నుంచే ఉత్పత్తి చేస్తున్నాం. ప్రపంచాన్ని కోవిడ్ భయపెడుతున్న సమయంలో ఇక్కడి నుంచే వ్యాక్సిన్లు తయారు చేశాం. మిగతాది 2లో...



# యువత, పరిశ్రమలను అనుసంధానించేలా 'నైపుణ్యం పోర్టల్'

## 'నైపుణ్యం పోర్టల్' ను సెప్టెంబర్ 1న ప్రారంభించేందుకు చర్యలు చేపట్టండి: నారా లోకేశ్



అమరావతి,**జూలై 15 రిపబ్లిక్ న్యూస్:-** యువత, పరిశ్రమలను అనుసంధానించేలా కూటమి ప్రభుత్వం అభివృద్ధి చేస్తున్న 'నైపుణ్యం పోర్టల్' ను ఆగష్టు నాటికి పూర్తిచేసి సెప్టెంబర్ 1న ప్రారంభించేందుకు చర్యలు చేపట్టాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ అధికారులను ఆదేశించారు. ఉండవల్లి నివాసంలో నైపుణ్యాభివృద్ధి శాఖ అధికారులతో మంత్రి సమీక్షించారు.

మిగతాది 2లో...

# వైకాపా ఎంపి మిథున్ రెడ్డికి షాక్

## ముందస్తు బెయిల్ పిటిషన్ తిరస్కరణ




2లో

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No./2023/87888
బుధవారం 16 జులై 2025

# భూసేకరణ అడ్డుకోండి

**(మొదటి పేజీ తరువాయి)**

కరేడు గ్రామ రైతులు గత కొంతకాలంగా తమ భూములను ఇండోసోల్ పరిశ్రమకు కేటాయించడంపై నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవలే భూసేకరణ నోటిఫికేషన్ ఇవ్వడంతో వారు భగ్గుమన్నారు. అప్పటినుంచి వివిధ రూపాల్లో నిరసనలు తెలియజేస్తున్నారు. ఈ క్రమంలోనే వారు జగన్ ను కలిశారు. జగన్ ను కలిసిన సమయంలో రైతుల వెంట కందుకూరు అసెంబ్లీ స్థానం వైసీపీ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్, ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు కూడా ఉన్నారు.
ఈ సందర్భంగా బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లాడారు. "రెండు మూడు నెలలుగా ఈ భూముల గురించి రైతులు పోరాడుతున్నారు. ఏడాదికి రెండు పంటలు పండే భూములు వారి నుంచి లాక్కునే ప్రయత్నం జరుగుతుంది. రైతులు తమ గోడు జగన్ గారిని కలిసి చెప్పుకున్నారు. ఇండోసోల్ కంపెనీకి మా ప్రభుత్వ హయాంలో మరో చోట భూములు కేటాయించాం. కానీ మేం కేటాయించిన చోట కాకుండా, ఇండోసోల్ కంపెనీకి ఈ కూటమి ప్రభుత్వం కరేడు వద్ద భూములు కేటాయించింది. దీనిని మేం వ్యతిరేకిస్తాం అని జగన్ గారు చెప్పారు. ఇది అన్యాయమన్నారు. రైతులను ఇబ్బంది పెట్టడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. సారవంతమైన భూములు రైతులకే చెందాలి కానీ, ఇలాంటి భూములు ఇవ్వకూడదన్నారు. సాగుకు నిరుపయోగం అయిన భూములు ఇస్తే ఎలాంటి అభ్యంతరం లేదని జగన్ గారు చెప్పారు" అని వివరించారు.

# ముగిసిన శుభాంశు రోదసీయాత్ర

**(మొదటి పేజీ తరువాయి)**

మానవాళికి ఉపయోగపడే ప్రయోగాలు చేశారు. అనంతరం డ్రాగన్ క్యాప్సులో కాలిఫోర్నియా సమీపంలోని సముద్ర జలాలలో మంగళవారం మధ్యాహ్నం 3.01 గంటలకు సురక్షితంగా దిగారు. భూమికి తిరిగి రావడం సంతోషంగా ఉందని యాక్సియం-4 కమాండర్ పెగ్గీ విట్సన్ తెలిపారు. అంతరిక్ష పరిశోధన కేంద్రంలో అడుగుపెట్టిన తొలి భారతీయుడిగా శుభాంశు శుక్లా రికార్డు సృష్టించారు. కాగా, భూమిపైకి చేరుకున్న ఈ వ్యోమగాయుల బృందాన్ని ఏడు రోజుల పాటు క్వారెంటైన్‌లో ఉంచనున్నట్లు స్పేస్ ఎక్స్ అధికారులు తెలిపారు. శుభాంశు శుక్లా బృందం భూమికి సురక్షితంగా చేరుకోవడంపై ప్రధాని మోదీ హర్షం వ్యక్తం చేశారు. ఐఎస్ఎస్‌ను సందర్శించిన తొలి భారతీయ వ్యోమగామిగా చరిత్ర సృష్టించిన శుభాంశు.. పట్టుదల, అంకితభావం, సాహస చర్యల ద్వారా కోట్లాది మందికి స్ఫూర్తిగా నిలిచారని ఎక్స్ వేదికగా కొనియాడారు. ఇది మన సొంత మానవ సహిత అంతరిక్ష ప్రయోగం గగన్‌యాన్‌కు దిక్సూచిగా నిలుస్తుందన్నారు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో పలు పరిశోధనలు చేపట్టిన యాక్సియం-4 మిషన్ బృందం.. స్పేస్‌ఎక్స్‌కు చెందిన క్రూ డ్రాగన్ గ్రేస్ వ్యోమనౌకలో సోమవారం బయలుదేరింది. భారత వ్యోమగామి శుభాంశు శుక్లాతో పాటు పెగ్గీ విట్సన్, స్లావోస్జ్ ఉజ్నాన్స్‌కీ-విస్నియెస్కీ, టిబర్ కపులు ఈ బృందంలో ఉన్న సంగతి తెలిసిందే. ఇకపోతే శుభాంశు శుక్లా తిరిగి భూమికి చేరుకోవడంపై సర్వత్ర హర్షం వ్యక్తం అవుతోంది. ఆయన తిరిగి భూమికి వచ్చిన సందర్భంగా స్వస్థలం లక్నోలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఆయన తల్లిదండ్రులు భావోద్వేగంతో కన్నీళ్లు పెట్టుకున్నారు.

# వైకాపా ఎంపి మిథున్ రెడ్డికి షాక్

## ముందస్తు బెయిల్ పిటిషన్ తిరస్కరణ

అమరావతి,**జూలై 15 రిపబ్లిక్ న్యూస్:-** మద్యం కేసులో వైకాపా ఎంపీ మిథున్‌రెడ్డికి హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఆయన దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌ను ఉన్నత న్యాయస్థానం కొట్టివేసింది. ఈ కేసులో మిథున్‌రెడ్డి ఏ4 నిందితుడిగా ఉన్నారు. రాష్ట్రంలో మద్యం ఆర్డర్లు, సరఫరా వ్యవస్థ గతంలో ఆన్‌లైన్ పద్ధతి ద్వారా పారదర్శకంగా ఉండేదని, వైకాపా ప్రభుత్వ హయాంలో దానిని మాన్యువల్ విధానంలోకి తీసుకురావడంలో ఆ పార్టీ ఎంపీ మిథున్‌రెడ్డి కీలక పాత్ర పోషించారని సీఐడీ తెలిపింది. తనను పోలీసులు అరెస్ట్ చేయకుండా ఉండేందుకు ముందస్తు బెయిల్ కోసం మిథున్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. అయితే, ఆ పిటిషన్ పై కీలక నిర్ణయం తీసుకున్న ధర్మాసనం.. మిథున్ రెడ్డి బెయిల్ పిటీషన్ ను డిస్మిస్ చేసింది. మద్యం కుంభకోణం విచారణ కీలక దశలో ఉన్నందున ఇప్పుడు బెయిల్ ఇవ్వడం సాధ్యం కాదని స్పష్టం చేసింది. దీంతో త్వరలో ఈ కేసులో మిథున్ రెడ్డిని పోలీసులు అరెస్ట్ చేసే అవకాశం ఉన్నట్లు-తెలుస్తోంది.

--------

# భిన్నత్వంలో ఏకత్వమే మన విధానం

## జాతీయ సమగ్రత, భాషా సామరస్యం ముఖ్యం

## పవన్ హిందీ భాషా వ్యాఖ్యలపై జనసేన వివరణ

అమరావతి,**గుడివాడ మెయిల్, జూలై 15:** భిన్నత్వంలో ఏకత్వం, జాతీయ సమగ్రత, భాషా సామరస్యంపై జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆలోచన విధానమని జనసేన స్పష్టం చేసింది.. హైదరాబాద్‌లో నిర్వహించిన రాజ్యభాష విభాగం స్వర్ణోత్సవ వేడుకల్లో జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలపై పెద్ద ఎత్తున విమర్శలు వచ్చాయి.. అయితే, దీనిపై జనసేన పార్టీ స్పందించింది.. మాతృభాషకు ప్రథమ ప్రాధాన్యత.. సమాజంలో మన గుర్తింపుకు మూలం మాతృభాషే అని స్పష్టం చేసింది జనసేన. బాల్యంలో విద్యాభ్యాసానికి, మన సంస్కృతులను కాపాడుకోవడానికి మాతృభాష తప్పనిసరిగా ఉండాలన్నది పవన్ అభిప్రాయమని తెలిపింది. బహుభాషా ప్రావీణ్యం జీవితంలో ఎదిగేందుకు ఒక సాధనం అని పేర్కొన్నారు.. అది జ్ఞానాన్ని అందించడమే కాకుండా, భిన్న సంస్కృతుల ప్రజలతో మమేకం అయ్యేందుకు, అవకాశాలను మెరుగుపరచేందుకు తోడ్పడుతుందని పేర్కొంది. అన్ని భాషలను గౌరవించాలి.. ఏ భాషను బలవంతంగా రుద్దవద్దని పవన్ కల్యాణ్ అన్నారని జనసేన స్పష్టం చేసింది. ప్రతీ భాషకు సముచిత గౌరవం ఇవ్వటం కనీస బాధ్యత. భాషను గౌరవిస్తూ, అది ప్రజలను కలిపే వారధిగా పనిచేస్తుందని పార్టీ స్పష్టం చేసింది. భాషను బలవంతంగా రుద్దితే అది ప్రజలను విడదీస్తుందన్న అభిప్రాయాన్ని వెల్లడించింది. హిందీని బలవంతంగా రుద్దడం లేదు.. కానీ, హిందీ వల్ల ప్రయోజనాలు అనేకం అని తెలిపింది. హిందీ భాషను ఖచ్చితంగా నేర్చుకోవాలనే విధానానికి పవన్ కల్యాణ్ ఎప్పుడూ వ్యతిరేకమే. అయితే, ఉద్యోగ అవకాశాల కోసం, విభిన్న ప్రాంతాల ప్రజలతో మమేకం అయ్యేందుకు హిందీని నేర్చుకోవడం వల్ల ఫలితాలే తప్ప నష్టం ఏమీ లేదని పార్టీ పేర్కొంది. భిన్నత్వంలో ఏకత్వమే భారతదేశ అస్తిత్వం. భాషా వైవిధ్యాన్ని అర్థం చేసుకోవడం ద్వారా భారతదేశం మరింత సమగ్రాభివృద్ధిని సాధించగలదని, ఫెడరల్ స్ఫూర్తిని కాపాడగలదని పవన్ కల్యాణ్ అభిప్రాయం అని జనసేన తెలిపింది..

# యువత, పరిశ్రమలను

## అనుసంధానించేలా 'నైపుణ్యం పోర్టల్'

**(మొదటి పేజీ తరువాయి)**

డిస్ట్రిక్ట్ ఎంప్లాయింట్ ఆఫీసర్ ను డిస్ట్రిక్ట్ ఎంప్లాయిమెంట్ అండ్ స్కిల్ ఆఫీసర్ గా మార్చి.. వారి ఆధ్వర్యంలో జాబ్ మేళాలు, నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు ప్రతి నియోజకవర్గంలో 3 నెలలకు ఒకసారి జాబ్ మేళాలు నిర్వహిస్తున్న తీరును అధికారులు మంత్రికి వివరించారు. నైపుణ్య శిక్షణ ద్వారా విదేశాల్లో మెరుగైన ఉపాధి అవకాశాలను ఓంక్యాప్ ద్వారా కల్పించాలని ఈ సందర్భంగా మంత్రి ఆదేశించారు.
అదేవిధంగా ఉపాధి కోసం విదేశాలకు వెళ్తున్న వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వారికి తగిన సహాయక మార్గదర్శకాలను రూపొందించాలని ఆదేశించారు. వారికి ఏమైనా ఇబ్బందులు తలెత్తితే హెల్ప్ లైన్ నెంబర్ 0863-2340678, లేదా వాట్సాప్ నెంబర్ 8500027678 ను సంప్రదించాలని సూచించారు. ఇటీవల థాయ్ లాండ్ లో ఉద్యోగాల పేరుతో ఏజెన్సీల చేతిలో మోసపోయిన వారిని ఓంక్యాప్, ఎన్ఆర్ టి ద్వారా స్వదేశానికి రప్పించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.
ఈ సమావేశంలో నైపుణ్యాభివృద్ధి, శిక్షణ విభాగం కార్యదర్శి కోన శశిధర్, ఏపీ స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఎండీ, సీఈవో జి.గణేశ్ కుమార్, కాలేజి ఎడ్యుకేషన్ డైరెక్టర్ నారాయణ భరత్ గుప్తా, ఇంటర్నేషనల్ స్కిల్లింగ్ అండ్ మొబిలిటీ అడ్వైజర్ సీత శర్మ, ఏపీఎస్ఎస్ డీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కె.రఘు తదితరులు పాల్గొన్నారు.

# భారత్‌లో అడుగుపెట్టిన టెస్లా

## ముంబైలో తొలి షోరూమ్ ప్రారంభం -ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న సిఎం ఫడ్నవీస్





ముంబై,**జూలై 15 రిపబ్లిక్ న్యూస్:-**
టెస్లీ కార్లు ఇక భారత రోడ్లపై పరుగెట్టనున్నాయి. ఎంతోకాలంగా అభిమానులు ఎదురు చూస్తున్న ఘడియ వచ్చింది. అమెరికాకు చెందిన ఎలక్ట్రిక్ కార్ల తయారీ సంస్థ టెస్లా భారత మార్కెట్లోకి ప్రవేశించింది. ముంబయిలో తొలి షోరూంను మంగళవారం ప్రారంభించింది. బాంద్రా కుర్లా కాంప్లెక్స్‌లోని మార్కర్ మ్యాక్సిటీ మాల్‌లో దానిని తెరిచింది. ఈ షోరూం ప్రారంభోత్సవానికి రాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ హాజరయ్యారు. భారత్‌లో తొలిగా ముంబైలో అడుగుపెట్టిన ఈ సంస్థకు ఘనంగా స్వాగతం చెప్పారు. షోరూం ప్రారంభోత్సవం సందర్భంగా సీఎం దేవేంద్ర ఫడణవీస్ మాట్లాడుతూ టెస్లా సరైన రాష్ట్రం, నగరాన్ని ఎంచుకుంది. ఈ కంపెనీ కార్ల డిజైన్, ఇన్నోవేషన్‌పై ప్రపంచవ్యాప్తంగా ఆసక్తి ఉంటుంది. 2015లో అమెరికా పర్యటనకు వెళ్లినప్పుడు తొలిసారి టెస్లా కారులో తిరిగానని ఫడణవీస్ అన్నారు. టెస్లా దీర్ఘకాలిక ప్రణాళికల గురించి ఎన్నో ఊహాగానాలు వినిపిస్తున్నప్పటికీ.. ప్రస్తుతానికి స్థానికంగా దీని తయారీపై ఎలాంటి ప్రకటనా వెలువడలేదు. భారత్‌లో ఈ ఎలక్ట్రిక్ కార్ల తయారీకి సంబంధించిన భవిష్యత్ ప్రణాళికలపై ఆశాభావం వ్యక్తంచేశారు. ఈసందర్భంగా 'మోడల్ వై' కారును సంస్థ ఆవిష్కరించింది. తొలుత 'మోడల్ వై' ఈవీలను -టెస్లా భారత్ మార్కెట్లో విక్రయించనుంది. ఇక్కడ ఆర్‌డబ్ల్యూడీ వెర్షన్ (బేస్) 'మోడల్ వై' ఆన్‌రోడ్ ధర రూ.61.07 లక్షలుగా నిర్ణయించింది. లాంగ్‌రేంజ్ వెర్షన్ ధర రూ.69.15లక్షలుగా ఉంది. బేస్ మోడల్ ధర అమెరికాలో 44,990 డాలర్లు (రూ.38.63 లక్షలు), చైనాలో 2,63,500 యువాన్లు (రూ.31.57లక్షలు) జర్మనీలో 45,970 యూరోలు (రూ.46.09లక్షలు)గా ఉంది. దిగుమతి సుంకాలు, రవాణా ఖర్చుల కారణంగా భారత్‌లో దీని ధర ఎక్కువగా ఉంది. కొన్నిరోజుల క్రితం భారత రోడ్లపై 'మోడల్ వై' ను పరీక్షించిన సంగతి తెలిసిందే. ముంబయి-పుణే జాతీయరహదారిపై ఈ వాహనం దర్శనమివ్వడం చూపరులను ఆకర్షించింది. ఇది పూర్తిగా అప్‌డేట్ అయిన మోడల్ కారుగా నిపుణులు గుర్తించారు. దీని కోడ్‌నేమ్ జునిపెర్. అడ్వాన్స్‌డు వర్షన్‌ను అమెరికా, కెనడా మార్కెట్లలో వీటిని విక్రయిస్తున్నారు. దీని సీ షేప్‌లోని ఎల్ఈడీ లైట్లు-, ట్విన్ స్పోక్ అలాయ్ వీల్స్, -టె-స్లా ప్రత్యేకతను తెలిపే గ్లాస్ రూఫ్ ఉన్నాయి. ఇది భారత్‌లో ఆరు రంగుల్లో లభించవచ్చని భావిస్తున్నారు.
ప్రపంచవ్యాప్తంగా మోడల్ వై కారు ఆల్‌వీల్ డ్రైవ్‌గా లభిస్తోంది. వీటిల్లో లాంగ్ రేంజ్ బ్యాటరీ ప్రత్యేకత. ఒక్కసారి ఛార్జి చేస్తే 500-600 కిలోమీటర్ల వరకు ప్రయాణించవచ్చు. కేవలం 4.6 సెకన్లలో గంటకు 0-96 కిలోమీటర్ల వేగాన్ని అందుకొంటుంది. అత్యధికంగా గంటకు 200 కి.మీ. వేగంతో ప్రయాణించగలదు. దీనిలో భారీ 15.4 అంగుళాల టచ్‌స్క్రీన్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్‌ను అమర్చారు. వెనక సీట్లలోని ప్యాసింజర్ల కోసం 8 అంగుళాల ప్రత్యేకమైన స్క్రీన్ కూడా ఉంటు-ంది. అడాస్ ఫీచర్లు, వైర్‌లెస్ ఫోన్ ఛార్జింగ్ వంటి హంగులు ఇందులో కస్టమర్లకు లభించనున్నాయి.

# విద్యార్థుల మరణాలకు రేవంత్ బాధ్యత వహించాలి: కేటీఆర్

**ఫుడ్ పాయిజనింగ్ కారణంగా వందకు పైగా విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారన్న కేటీఆర్**

**రేవంత్ ఒక్క సమీక్ష కూడా నిర్వహించలేదని విమర్శ**

**జూలై 15 రిపబ్లిక్ న్యూస్:-**
రాష్ట్రంలో విద్యార్థుల ఫుడ్ పాయిజనింగ్ ఘటనలకు సంబంధించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి విమర్శలు గుప్పించారు. ఈ ఘటనలకు, విద్యార్థుల మరణాలకు రేవంత్ పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఏడాది కాలంలో వేలాది మంది విద్యార్థులు ఫుడ్ పాయిజనింగ్ తో అనారోగ్యం పాలయ్యారని, వందకు పైగా విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యాశాఖ కూడా ఆయన చేతిలోనే ఉన్నప్పటికీ ఇంతవరకు ఒక్క సమీక్ష కూడా నిర్వహించలేదని విమర్శించారు.
కనీసం ఒక తండ్రిగానైనా రేవంత్ స్పందించాలని... పిల్లలు కలిగిన ఒక తండ్రిగా కోరుతున్నానని కేటీఆర్ అన్నారు. మీ పిల్లలకు విషం కలిపిన ఆహారాన్ని ప్రభుత్వం పెడితే మీరు ఊరుకుంటారా? అని ప్రశ్నించారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని దుయ్యబట్టారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి సరైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ తీరును ప్రజలు గమనిస్తున్నారని... తగిన సమయంలో తీర్పు ఇస్తారని చెప్పారు.

# బల్క్ డ్రగ్స్ రాజధానిగా హైదరాబాద్

ప్రపంచ దేశాలకు సరఫరా చేయగలిగామని సీఎం అన్నారు. శామీర్‌పేట జీనోమ్‌వ్యాలీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటించారు. ఐకోర్ బయోలాజిక్స్ పరిశ్రమ ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. మంగళవారం ఐకార్ బయోలజిక్స్ కొత్త యూనిట్ కు సిఎం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడారు. దేశంలోనే 33 శాతం వ్యాక్సిన్స్ , బల్క్ డ్రగ్స్‌లో 43 శాతం ఇక్కడి నుంచే ఉత్పత్తి అవుతున్నాయని నొక్కిచెప్పారు. కోవిడ్ సమయంలో జీనోమ్ వ్యాలీ నుంచే ప్రపంచ దేశాలకు వ్యాక్సిన్‌ను ఎగుమతి చేసిన ఘనత ఇక్కడి పారిశ్రామికవేత్తలదని సీఎం రేవంత్‌రెడ్డి ఉద్ఘాటించారు. ప్రభుత్వాలు మారినా పారిశ్రామిక విధానాన్ని ముందుకు తీసుకెళ్లే విధంగానే ప్రభుత్వాల నిర్ణయాలు ఉన్నాయని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పుకొచ్చారు. తమ ప్రభుత్వం మరింత సరళమైన విధానాలతో ముందుకెళ్తుందని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో హైదరాబాద్ డేటా సిటీగా మారనుందని ఉద్ఘాటించారు. తాము అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు రూ. 3లక్షల 28 వేల కోట్లు పెట్టుబడులు సాధించామని స్పష్టం చేశారు. ప్రపంచ దేశాలతో పోటీ- పడాలని, అధునాతన విధానాలను తీసుకురావాలని ప్రయత్నిస్తున్నామని చెప్పుకొచ్చారు. రాబోయే పదేళ్లలో తెలంగాణను వన్ ట్రిలియన్ ఎకానమీగా తీర్చి దిద్దడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని నొక్కిచెప్పారు. ఇందుకు జీనోమ్ వ్యాలీ పారిశ్రామికవేత్తల సహకారం ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. అంతకుముందు మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. జీనోమ్‌వ్యాలీ ఆసియా ఖండంలోనే ప్రత్యేకమైందిగా గుర్తింపు పొందిదన్నారు. జీవ శాస్త్రాల అభివృద్ధికి అవసరమైన ఎకో సిస్టమ్ హైదరాబాద్‌లో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు శ్రీధర్‌బాబు, వివేక్, ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు.

# పీవీ ఆర్థిక సంస్కరణలు చారిత్రాత్మకం

17 భాషలు నేర్చుకున్న పీవీ.. ప్రధాని, కేంద్రమంత్రి, సీఎంగా సేవలందించారని గుర్తుచేశారు. ఢిల్లీలో నిర్వహించిన లెక్చర్ సిరీస్ ఆరో ఎడిషన్ కార్యక్రమానికి సీఎం హాజరయ్యారు. 'లైఫ్ అండ్ లెగసీ ఆఫ్ పీవీ' అంశంపై ఆయన మాట్లాడారు. మైనారిటీ-ప్రభుత్వంలోనూ పీవీ చాలా లౌక్యంగా వ్యవహరించారు. పీవీ తెచ్చిన సంస్కరణలను వాజ్‌పేయి కొనసాగించారు. వాజ్‌పేయి హయాంలో హైవేలు, విమానాశ్రయాలు, పోర్టులు వచ్చాయి. 2014లో మోదీ ప్రధాని అయిన తర్వాత ఆయన కూడా అనేక సంస్కరణలు తీసుకొచ్చారు. మోదీ హయాంలో భారత్ పేరు ప్రపంచవ్యాప్తంగా మార్మోగుతోంది. అనేక దేశాలతో ఆయన మంచి సంబంధాలు కొనసాగిస్తున్నారు. సబ్‌కా సాథ్.. సబ్‌కా వికాస్.. సబ్‌కా విశ్వాస్ పేరుతో ముందుకెళ్తున్నాం అని చంద్రబాబు అన్నారు. నేను చాలా అదృష్టవంతుడిని.. మాజీ ప్రధాని పీవీ నరసింహారావుతో కలిసి పనిచేసే అవకాశం లభించిందని చంద్రబాబు నాయుడు గుర్తుచేసుకున్నారు.. పీవీ భారత ముద్ద బిడ్డ, భారత రత్న.. అసలుసిసలు తెలుగు బిడ్డ అని కీర్తించారు.. ఆయనతో నాకు మంచి సన్నిహిత సంబంధాలు ఉండేవని గుర్తుచేసుకున్నారు.. 17 భాషల్లో పీవీ నిష్ణాతుడు.. కానీ,



ప్రస్తుతం హిందీ భాష నేర్చుకోవడం పై పెద్ద రాద్దాంతం చేస్తున్నాం అని విమర్శించారు. ఎంతో సంయమనం, ఆలోచనపరమైన దార్శనికుడు, రాజనీతిజ్ఞుడు పీవీ అంటూ కొనియాడారు. గతంలో భారత ఆర్థికాభివృద్ధి రేటు- 3 నుంచి 5 శాతం ఉండేది.. గతంలో భారత దేశానికి చెందిన బంగారాన్ని తాకట్టు- పెట్టే పరిస్థితుల్లో ఉన్నాం.. పిల్లి రంగు నలుపా, తెలుపా అనే వ్యత్యాసంతో చూడరాదు.. ఎలుకను పట్టుకునే పిల్లి అయితే చాలు అన్నారు చంద్రబాబు.. సంక్షోభాన్ని ఒక అవకాశంగా తీసుకోవాలి. సరిగ్గా అదే చేశారు పీవీ నరసింహారావు అని తెలిపారు.. 1991లో దివంగత పీవీ నరసింహారావు ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణల ఫలాలను ఇప్పుడు దేశ ప్రజలంతా అనుభవిస్తున్నారు.. అన్ని పార్టీల మధ్య రాజకీయ ఏకాభిప్రాయం సాధించడంలో అసాధారణ ప్రతిభాశాలి పీవీ అంటూ ప్రశంసలు కురిపించారు చంద్రబాబు. 2014లో ప్రపంచంలో 11వ ఆర్థిక శక్తిగా భారత్ ఉంది.. 2028 కల్లా భారత్ మూడవ ఆర్థిక శక్తిగా ఆవిర్భవిస్తామన్న విశ్వాసం నాకు ఉందన్నారు చంద్రబాబు.. 2047 కల్లా భారత్ ప్రపంచంలోనే నెంబర్ 1 ఆర్థిక శక్తిగా ఆవిర్భవిస్తామనడంలో ఏమాత్రం సందేహం లేదన్నారు.. 1991లో పీవీ నరసింహారావు ఆర్థిక సంస్కరణలు అమలు చేయడం ప్రారంభించారు.. అప్పట్లో 3 నుంచి 4 వరకు భారత్ ఆర్థికాభివృద్ధి రేటు ఉండేది.. ప్రస్తుతం భారత్ ఆర్థికాభివృద్ధి రేటు- 6 నుంచి 7 వరకు ఉంది. 2047 కల్లా భారత్ వృద్ధి రేటు- 10కి మించి ఉంటుందనే నమ్మకాన్ని చంద్రబాబు నాయుడు వ్యక్తం చేశారు.

# ఢిల్లీలో కేంద్ర హోంమంత్రి అమిత్ షాను కలిసిన ఏపీ సీఎం చంద్రబాబు

**(మొదటి పేజీ తరువాయి)**

పోలవరం-బనకచెర్ల లింక్ ప్రాజెక్ట్ గురించి కూడా చర్చ జరిగింది. ఈ ప్రాజెక్ట్ ద్వారా పోలవరం నుండి 200 టీఎంసీల వరద నీటిని కర్నూలు జిల్లాలోని బనకచెర్ల రెగ్యులేటర్‌కు మళ్లించి కరువు పీడిత రాయలసీమ ప్రాంతానికి ప్రయోజనం చేకూర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చంద్రబాబు తెలిపారు. గోదావరి నది మిగులు జలాలను ఉపయోగించుకోవడానికి ఆంధ్రప్రదేశ్‌కు ఉన్న హక్కును చంద్రబాబు నొక్కి



చెప్పారు. గోవా గవర్నర్‌గా సీనియర్ టీడీపీ నాయకుడు అశోక్ గజపతి రాజును నియమించినందుకు ముఖ్యమంత్రి కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. చంద్రబాబు నీతి ఆయోగ్ సభ్యుడు వీకే సరస్వత్‌తో రాయలసీమ ప్రాంతంలో ఏరోస్పేస్ మరియు డిఫెన్స్ పరిశ్రమల స్థాపనపై చర్చించారు. అలాగే, విశాఖపట్నం మరియు విజయవాడలలో మెట్రో ప్రాజెక్టులపై చర్చించడానికి ఢిల్లీ మెట్రో రైల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ వికాస్ కుమార్‌తో కూడా సమావేశమయ్యారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No./2023/87888
బుధవారం 16 జులై 2025

# రామకుప్పం లోఘనంగా గంగమ్మ ఊరేగింపు



**రామకుప్పం, రిపబ్లిక్ జూలై 15:** రామకుప్పం మండల కేంద్రంలో నెలకొని ఉన్న గంగమ్మ జాతర సందర్భంగా మంగళవారం పచ్చగేరిగా ఊరేగింపు నిర్వాహకులు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉదయం అమ్మవారి పచ్చగేరిగ శిరస్సుకు సుందరంగా వివిధ పుష్పాలతో అలంకరించారు. గ్రామ పురవీధుల్లో అమ్మవారి శిరస్సుతోపాటు ఉత్సవాలు ఊరేగించారు. భక్తాదులు అడుగడుగున కొబ్బరికాయలు కొట్టి మొక్కలు తెరుచుకున్నారు.సాయంత్రం అగ్నిగుండ ప్రవేశం ఏర్పాటుచేసి భక్తాదులు అధిక సంఖ్యలో పాల్గొని అగ్నిగుండంలో ఉప్పు వేసి మొక్కలు తెచ్చుకున్నారు. ఆలయ నిర్వాహకులు భక్తులకు అన్నదాన వసతి ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఉభయ దారులుగా సజ్జల చెంగారెడ్డి కుటుంబీకులు గ్రామస్తులు భారీ ఎత్తున పాల్గొన్నారు

# కొంతలపాడు లో సుపరిపాలన తొలి అడుగు





**ఓర్వకల్లు ప్రతినిధి, జులై 15, (రిపబ్లిక్ న్యూస్)** ఓర్వకల్లు మండలం యన్, కొంతలపాడు గ్రామంలో నిర్వహించిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటి ఇంటికి తిరిగి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు గురించి ప్రజలకు వివరించిన పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి, ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు వి శ్రీనివాసులు ,గ్రామ నాయకులు రామ కోటేశ్వరావు, వెంకటేశ్వర్లు, మధుసూదన్ గౌడ్, మధు, సోమేశ్, విజయుడు మంద వెంకటేశ్వర్లు, ఆదినారాయణ, చంద్రారెడ్డి, రమేగాఘ, వెంకటేశ్వర్లు హరే రాము బూత్ ఇన్చార్జీలు తదితరులు పాల్గొనడం జరిగింది

# ప్రకృతి వ్యవసాయ పంటలు క్షేత్ర స్థాయి సందర్శన







**కోయిలకుంట్ల జూలై 15 (రిపబ్లిక్ న్యూస్)**ప్రకృతి వ్యవసాయ కార్యకలాపాల పర్యవేక్షణలో భాగంగా డిపిఎం శ్రీనివాసులు ఎడిపిఎం సలాం నంద్యాల జిల్లా ,కోయిలకుంట్ల డివిజన్ ను సందర్శించారు. ఈ సందర్భంగా దొర్నిపాడు మరియు సంజామల మండలాల్లోని ప్రకృతి వ్యవసాయ పొలాలను ప్రత్యక్షంగా పరిశీలించారు.ప్రత్యేకంగా %PMDS% (నవధాన్యాల సాగు) పద్ధతిలో సాగు చేస్తున్న క్యాడర్ల ఓన్ ఫీల్డ్సను సందర్శించి, అక్కడి పంటల సరళి గురించి క్యాడర్స్,రైతులను అడిగి వివరాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా అధికారులు క్యాడర్లకు కొన్ని ముఖ్య సూచనలు చేశారు: ప్రకృతి వ్యవసాయం చేయడం వల్ల మంచి దిగుబడులు ఆదాయం పెరగడమే కాకుండా, ఆరోగ్యం మెరుగుపడుతుంది, అలాగే భూమి తయారవుతుంది మరియు పర్యావరణాన్ని పరిరక్షించడం జరుగుతుంది అందువల్ల రైతులందరూని ప్రకృతి వ్యవసాయం వైపు మార్చాలని తెలియజేయడం జరిగింది.ఒక్కే పంట కాకుండా బహుళ పంటల సాగు చేయాలి.ఎర పంటలు, సరిహద్దు పంటలు, జీవవైవిధ్య పంటలు తప్పనిసరిగా వేసుకోవాలి.దేశవాళీ వరి రకాలు సాగు చేయాలని ప్రోత్సహించాలి.ప్రధాన పంటలతో పాటు కనీసం 5 సహచర పంటలు, జీవవైవిధ్యాన్ని పెంచే ఇతర పంటలు కూడా వేసేలా రైతులను ప్రోత్సహించాలి.ప్రతి క్యాడర్ తన ఓన్ ఫీల్డ్‌లో %ATM% మరియు %A%-గ్రేడ్ మోడల్స్ అమలు చేయాలి.అనంతరం కోయిలకుంట్ల డివిజన్‌లోని ఇతర రైతుల %PMDS% పంట పొలాలను కూడా పరిశీలించారు.తర్వాతగా, సంజామల మండలంలోని బయో రీసెర్చ్ సెంటర్ ను సందర్శించారు. ఈ సందర్శనలో జీవ ఉత్ప్రేరకాలు, గ్రోత్ ప్రమోటర్స్, కషాయాలు తయారీ, అలాగే అవి రైతులకు అందుబాటులో ఉండే విధానం గురించి సమీక్షించబడింది.%BRC% సెంటర్ ఓనర్ శ్రీ శివరామయ్య గారికి, ఇవన్నీ సమర్థవంతంగా అమలు చేయాలంటూ %DPM సూచనలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో %NFA% రామకృష్ణ మాస్టర్ ట్రైనర్ సుబ్బారాయుడు యూనిట్ ఇన్‌చార్జ్‌లు మరియు రైతులు చురుకుగా పాల్గొన్నారు.

# సి ఆర్ పి ఎఫ్ జవాన్ కంచుకుంట మురళి
# భౌతిక కాయానికి ఘన నివాళి

### జవాన్ కుటుంబాన్ని ఆదుకుంటామన్న మంత్రి నారా లోకేష్



**అనంతపురం,రాప్తాడు, జులై 15 ( రిపబ్లిక్ న్యూస్ ) :** కనగానపల్లి మండలంలోని శివపురం గ్రామానికి చెందిన సి ఆర్ పి ఎఫ్ జవాన్ కంచుకుంట మురళి, ఛత్తీస్ గడ్ రాష్ట్రం, రాయ్ పూర్ లోని 65వ బెటాలియన్ నందు విధులు నిర్వహిస్తూ ... ఆర్థిక సమస్యల కారణంగా సోమవారం తుపాకీతో కాల్చుకొని మరణించాడు. మంగళవారం శివపురం గ్రామానికి వెళ్లి, జవాన్ మురళి భౌతిక కాయాన్ని పోలీసు శాఖ, వివిధ శాఖల అధికారులతో ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ కలసి సందర్శించి, జాతీయ జెండాను భౌతిక కాయంపై ఉంచి వందనం సమర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, 50 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడంతో పాటు జవాన్ సోదరికి ఉద్యోగ అవకాశం కల్పిస్తామని, ఇంటి పట్టా, ఇళ్ళు మంజూరు చేస్తామని ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రభుత్వం నుంచి కుటుంబ సభ్యులకు వర్తించే పరిహారాన్ని కూడా త్వరలో అందజేస్తామని సంబంధిత అధికారులు తెలియజేశారు. ఈ సంఘటనను నారా లోకేష్ బాబు దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి జవాన్ కుటుంబాన్ని ఆదుకుంటామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు.







# ఘనంగా మిలీనియం బాప్టిస్ట్ సంఘ
# రజతోత్సవ వేడుకలు ప్రారంభం







**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూలై 15)** కర్నూల్ నగరంలో ఉద్యోగ నగర్ లో ఉన్న మిలీనియం చర్చి నందు ఈరోజు సిల్వర్ జూబ్లీ ఉత్సవాలను ఘనంగా ప్రారంభించారు సిల్వర్ జూబ్లీ ప్రారంభోత్సవ ఉత్సవ సందర్భంలో భాగంగా కర్నూలు జిల్లా నంద్యాల జిల్లా దైవ సేవకుల తో ప్రార్ధన సదస్సును ప్రారంభించారు ఉమ్మడి కర్నూలు జిల్లాలోని వివిధ సంఘం కాపరులు దైవ సేవకులు 500 మందితో ఈ ప్రార్ధనా సదస్సును హాజరైనారు మిలీనియం బాప్టిస్ట్ చర్చి 24 వసంతాలు పూర్తిచేసుకుని 25వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా వచ్చే సంవత్సర%శీ% జూన్ 30వ తేదీ వరకు ఈ సిల్వర్ సిల్వర్ వేడుకలు ఘనంగా నిర్వహిస్తామని మిలీనియం బాప్టిస్ట్ సంఘ ఫౌండర్ సంఘ కాపరి కేజే విజయ్ కుమార్ అన్నారుమిలీనియం





సంఘము ఉద్యోగ నగర్ లో 24 సంవత్సరాల క్రితం స్థాపించబడిందని షరీఫ్ నగర్ ఉద్యోగ నగర్ ముజఫర్ నగర్ నందు నివసిస్తున్న క్రైస్తవ కుటుంబాలను దైవ మార్గంలో నడిపించే దిశగా కృషి చేస్తున్నానని 40 సంవత్సరముల నుండి దైవ సేవకే అంకితం అయ్యా అని దైవ మార్గము దైవ సందేశం ప్రతి ఇంటికి చేరవేయాలని ఉద్దేశ్యంతో 24 సంవత్సరాల క్రితం ఈ మిలీనియం బాప్టిస్ట్ చర్చి స్థాపించబడినదని అప్పటినుండి ఇప్పటివరకు సంఘ పరిచర్య చేస్తూ ఉన్నామని ఈ సంఘ పరిచర్యలో భాగంగా ఇప్పటివరకు మిలీనియం బాప్టిస్ట్ సంఘం తరపున ఐదు అనుబంధ సంఘాలను ఏర్పాటు చేసి దైవ సేవ చేస్తున్నామని ఈ సేవలో భాగంగా బైబిల్ కళాశాల ను ఏర్పాటు చేసి 1050 మంది వరకు శిక్షణ ఇచ్చి దైవ సేవకులుగా తీర్చిదిద్దడం జరిగిందని 40 సంవత్సరముల నుండి సువార్త సేవను ప్రకటిస్తున్నానని కర్నూలు జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామము ప్రతి మండలము ప్రతిపల్లె కు సువార్తను చేరవేశానని అనంతపురం జిల్లాలో కూడా సువార్త ప్రకటిస్తున్నామని మూడు సంవత్సరముల క్రిందట మిలీనియం ట్రస్ట్ ను ప్రారంభించామని ఈ ట్రస్ట్ ద్వారా పేదలకు, రోగులకు, వృద్ధులకు అనాధ బాల బాలికలకు మా వంతుగా సేవలు చేస్తున్నామని తన దైవ సేవకు గుర్తించి 2014లో ప్రభుత్వము సేవ విభూషణ్ అనే బిరుదును ఇచ్చినారు అలాగే బైబిల్ టీవీ వారు క్రీస్తు రత్నాలు బిరుదును ఇండిపెండెంట్ బిషప్ స్ కౌన్సిల్ వారు క్రైస్తవ విశిష్ట రత్న అనే బిరుదును ఇచ్చారు అని అన్నారు ఈ రజితోత్సవమును ముఖ్య అతిథిగా విచ్చేసిన ది మోస్ట్ రైట్ రెవరెండ్ డా. జోహానస్ గోరంట్ల ఓ ఎస్ డి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమంలో ప్రారంభించారు అనంతరం దైవ సందేశం అందించారు ఈ కార్యక్రమము మిలీనియం బాప్టిస్ట్ సంఘము సంఘ కుటుంబంలు స్త్రీల సమాజం, సంఘ పెద్దలు వారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది

### జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఐపిఎస్ ఆదేశాల మేరకు

# మోడల్ స్కూలు విద్యార్థులకు సైబర్ నేరాల పై అవగాహన







**అనంతపురం, ఉరవకొండ, జులై 15 ( రిపబ్లిక్ న్యూస్ ) :** వజ్రకరూరు మోడల్ స్కూలు విద్యార్థులకు పోలీసులు సైబర్ నేరాలు, గంజాయి అనర్థాలపై అవగాహన చేశారు. ఎస్సై నాగస్వామి ఈ సందర్భంగా మాట్లాడారు గంజాయి తదితర మత్తు పదార్థాలు వాడకం వల్ల ఆరోగ్యం క్షీణించడమే కాక ప్రాణాపాయం తలెత్తి జీవితాలు నాశనమవుతాయన్నారు. మత్తు పదార్థాల జోలికెళ్లకుండా చదువుపై దృష్టి సారించాలన్నారు. ఎలాంటి చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా ఉద్యోగాలే లక్ష్యంగా ఇప్పటి నుండీ సిద్ధం కావాలన్నారు. మత్తు పదార్థాలకు అలవాటుపడితే మనకు తెలియకుండానే దేహాన్ని అవి పీల్చిపిప్పి చేస్తాయి. అంతేకాకుండా తనపై నియంత్రణ కోల్పోయి విచక్షణారహితంగా ప్రవర్తించేలా చేస్తుందన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ మాదక ద్రవ్యాల జోలికెళ్ల రాదని తెలియజేశారు. అనంతరం సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. వివిధ రకాల సైబర్ మోసాల గురించి వివరించారు.

**ఇరానీ, షికారి కాలనీలలో కార్డెన్ సెర్చ్ ఆపరేషన్లు**

గుంతకల్లు పట్టణంలో అనుమానితుల, పాత నేరస్తుల ఇళ్లు తనిఖీలు నిర్వహించి,గంజాయి, గుట్కా, అక్రమ మద్యం కట్టడి కోసం చెకింగులు చేపట్టారు. ఒన్ టౌన్ పోలీసులు గుట్కా, మాదక ద్రవ్యాలు, అక్రమ మద్యం కోసం కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఐపిఎస్ ఆదేశాలతో సి.ఐ మనోహర్ ఆధ్వర్యంలో షికారి కాలనీలోని అనుమానితులు, పాత నేరస్తుల ఇళ్లు, ఆయా పరిసరాలలో అక్రమ సారా నియంత్రణ కోసం క్షుణ్ణంగా తనిఖీ చేశారు. గంజాయి, గుట్కా, అక్రమ మద్యం కట్టడి కోసం ఆ కాలనీలలో క్షుణ్ణంగా చెకింగులు నిర్వహించారు. గంజాయి, గుట్కా అక్రమ మద్యం జోలికెళ్లినా... అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.



# మా పొలాల్లోకి దారులు మూసివేస్తున్నారు ... న్యాయం చేయండి

### రెవెన్యూ అధికారులతో మాట్లాడి పరిష్కారం చూపించాలని ఎమ్మెల్యే సునీత ఆదేశం



**అనంతపురం,రాప్తాడు, జులై 15 ( రిపబ్లిక్ న్యూస్ ) :** ఆత్మకూరు మండలంలోని మదిగుబ్బ గ్రామంలో పొలాలకు వెళ్లే దారులను మూసేస్తున్నారని తగిన న్యాయం చేయాలని గ్రామస్తులు ఎమ్మెల్యే పరిటాల సునీతకు విజ్ఞప్తి చేశారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఆమె మదిగుబ్బ గ్రామంలో విస్తృతంగా పర్యటించారు. ముందుగా స్థానిక నాయకులు, గ్రామస్తులు ఎమ్మెల్యేకి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆమె ఇంటింటికి వెళ్తూ ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. ఏడాది కాలంలో చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. గ్రామంలో పాఠశాలకు ప్రహరీ గోడ లేదని స్థానిక నాయకులు మల్లికార్జున రెడ్డి తదితరులు ఎమ్మెల్యే సునీత సృష్టికి తీసుకొచ్చారు. వెంటనే ఎమ్మెల్యే ప్రహరీ గోడ నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. గ్రామంలో కొత్తగా పంచాయతీ నిధులతో వేసిన తాగునీటి బోరును ఆమె ప్రారంభించారు. గత ఐదేళ్లలో వైసీపీ నాయకులు గ్రామంలో పొలాలకు వెళ్లే దారులను ఆక్రమించుకొని, తమకు అనేక ఇబ్బందుల కు గురి చేస్తున్నారని రైతులు ఎమ్మెల్యే సునీత వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఆమె రెవెన్యూ అధికారులతో మాట్లాడి సర్వే చేయించి పొలాలకు దారులు ఉండేలా చూడాలని ఆదేశించారు.

**రీ సర్వే పేరుతో గ్రామాల్లో లేని సమస్యలు సృష్టించారు**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో రీ సర్వే పేరుతో గ్రామాల్లో లేని సమస్యలు సృష్టించారన్నారు. దీనివలన రైతులు నేటికీ అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం ప్రత్యేకంగా చొరవ తీసుకుంటోందన్నారు. సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు సక్రమంగా అందడంతో... లబ్ధిదారులు నేరుగా ఎమ్మెల్యేతో సంతోషం వ్యక్తపరిచారు. కూటమి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలలో అన్నిచోట్ల తమకు మంచి స్పందన వస్తోందన్నారు. గత ఐదేళ్లలో జరగని అభివృద్ధి ఏడాది కాలంలోనే చేసి చూపిస్తున్నామన్నారు. సూపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో కేవలం సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు వివరించడమే కాకుండా.. ప్రజా సమస్యల పరిష్కరించే దిశగా కూడా పనిచేస్తున్నామని చెప్పారు.



**రూ.5.29 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ**

నియోజకవర్గంలో పలువురికి ఎమ్మెల్యే పరిటాల సునీత సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. అనంతపురంలోని క్యాంపు కార్యాలయంలో 5 మందికి, ఆత్మకూరు మండలం మదిగుబ్బ పర్యటనలో మరో ముగ్గరికి మొత్తం 5 లక్షల 59 వేల రూపాయల చెక్కులు అందజేశారు. వివిధ అనారోగ్య కారణాలతో ఆరోగ్య శ్రీ వర్తించక ప్రైవేటు ఆసుపత్రులలో చికిత్సలు పొందిన వారికి ఈ సాయం అందింది. ఎమ్మెల్యే చేతుల మీదుగా చెక్కులు అందుకున్న లబ్ధిదారులు పరిటాల సునీతతో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఆపద సమయంలో లక్షల రూపాయలు ఖర్చు చేసుకున్న పేద కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ఒక వరంగా మారిందని ఎమ్మెల్యే సునీత అన్నారు. అడిగిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంతో ఉదారంగా స్పందిస్తున్నారని,ఇందుకు నియోజకవర్గ ప్రజల తరుపున కృతజ్ఞతలు తెలియజేశారు.

# ప్రధాన మంత్రి ఆదర్శ గ్రామ యోజన క్రింద హల్కూరు గ్రామం ఎంపిక

## జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్

**శ్రీ సత్యసాయి జిల్లా, పుట్టపర్తి, జులై 15 ( రిపబ్లిక్ న్యూస్ ) :** జిల్లాలోని అమరాపురం మండలంలో ప్రధాన మంత్రి ఆదర్శ గ్రామ యోజన క్రింద హల్కూరు గ్రామం సెకండ్ ఫేస్ లో ఎంపిక కాబడిందని జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ అన్నారు.మంగళవారం కలెక్టరేట్ లోని మినీ కన్ఫరెన్సు హాల్ నందు ఎంపిక కాబడిన ఆ గ్రామం అభివృద్ధి కొరకు కన్వర్జెన్స్ కమిటీ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి ఆదర్శ గ్రామ యోజన క్రింద జిల్లాలో హల్కూరు గ్రామం సెకండ్ ఫేస్ లో ఎంపిక కాబడిందని,ఆ గ్రామం అభివృద్ధి కోసం రూ.20 లక్షలు రూపాయలు కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందని తెలిపారు. వీటితో పాటుగా రాష్ట్ర ప్రభుత్వం కూడా కన్వర్జెన్స్ క్రింద పై నిధులను గ్యాప్ ఫిల్లింగ్ ఫండ్ గా వాడుకుంటూ ఆ గ్రామంలో ఐదు రెట్లకు పైగా పనులు చేసి ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దడానికి గాను విలేజ్ డెవలప్మెంట్ ప్లాన్ ఆమోదం కొరకు జిల్లా స్థాయి సంబంధిత అధికారులు హాజరయ్యారన్నారు. విలేజ్ డెవలప్ మెంట్ ప్లాన్ లో భాగంగా అంగన్వాడీ భవన నిర్మాణం, ఆర్వో వాటర్ ప్లాంట్ కొరకు, ఎస్సీ కాలనీ లో విద్యుత్ స్తంభాలు క్రొత్తవి ఏర్పాటు కొరకు, ఎస్ హెచ్ జి రిసోర్స్ సెంటర్ కొరకు విలేజ్ డెవలప్మెంట్ ప్లాన్ లో భాగంగా పనులు చేపట్టడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులు ఆదేశించారు. ఆదర్శ గ్రామ యోజన కార్యక్రమంలో జెడ్పీ డిప్యూటీ సీఈఓ లక్కిరెడ్డిపల్లి వెంకటసుబ్బయ్య, కన్వీనర్ జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి శివరంగ ప్రసాద్ డిఆర్డీఏ పిడి నర్సయ్య, ఎల్డిఎం రమణ కుమార్, డీఎస్ ఓ వంశీ కృష్ణ రెడ్డి, డ్వామా పిడి విజయేంద్ర ప్రసాద్,ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఈ తదితరులు పాల్గొన్నారు.



# కుప్పం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కార్యకర్తల సమావేశం

## ముఖ్య అతిధులు పోటూరిగారి భాస్కర్



**కుప్పం (రిపబ్లిక్ న్యూస్ )జూలై 15**

కుప్పం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం ఆవుల గోపి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పోటుగారి భాస్కర్ ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి శివశంకర్ ఇతర జిల్లా నాయకులు పాల్గొన్నారు ఈ సమావేశంలో పార్టీ సంస్థాగతంగా బలపడడం కోసం తీసుకోవాల్సినటువంటి నిర్ణయాలపైనే చర్చించడం జరిగింది కుప్పం నుండి జిల్లా కమిటీకి ముగ్గురికి ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది జిల్లా కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రటరీగా నలగం పలికి చెందిన జయప్రకాష్ గారు ఆవులను చెన్నకేశవ నడింపల్లి తిమ్మప్పలకు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు నియామక పత్రాలు అందజేశారు ఈ కార్యక్రమానికి నాలుగు మండలాల అధ్యక్షులు మునుస్వామి నంజప్ప సుబ్రహ్మణ్యం మరియు మున్సిపల్ పార్టీ అధ్యక్షుడు నిజాం రామకుప్పం మండల సీనియర్ నాయకులు రోహినప్ప ఆ ఆర్ వెంకటేశు ఓబీసీ చైర్మన్ నాగరాజు ఆచారి సీనియర్ నాయకులు సుందర్ మూర్తి ఇర్ఫాన్ ఎస్సీ సెల్ నాగరాజు వివిధ విభాగాల కార్యకర్తలు పాల్గొన్నారు

## మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల వంటా వార్పు కార్యక్రమం



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జులై 15 (రిపబ్లిక్ న్యూస్)**

నందిగామ మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు మూడో రోజు సమ్మె. ఈ సందర్భంగా సి ఐటియు ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి కె. గోపాల్, ఈ కార్యక్రమానికి కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి చనుమోలు సైదులు మద్దతు తెలియజేసి మాట్లాడుతూ.ఇంజనీరింగ్ కార్మికులకు జీవో నెంబర్ 36 ప్రకారం వేతనాలు చెల్లించాలి. ఇంజనీరింగ్ కార్మికులందరికీ సంక్షేమ పథకాలు అమలు చేయాలి కార్మికులందరికీ రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలి.కార్మికులందరికీ ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలి.ప్రభుత్వం తక్షణమే కార్మిక సంఘం నాయకులను పిలిచి చర్చల జరిపి సమస్యలు పరిష్కరించాలి. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కర్రి వెంకటేశ్వరావు, మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగ నాయకులు పరిమి రవి, తానూరి శ్రావణ్ కుమార్, దారెల్లి అశోక్ కుమార్, కండెల శ్రీను, మార్కపూడి దాసు, బ్రహ్మం, తమ్మవరపు బాల్, అనంద్, కుక్కమూడి ప్రమీల, కే బేబీ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి వీధిలో వీధిలైట్లు వెలిగేలా చర్యలు తీసుకున్న మున్సిపల్ చైర్పర్సన్ మండవ కృష్ణకుమారి



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జులై 15 (రిపబ్లిక్ న్యూస్)**

నందిగామ ప్రభుత్వ వి ప్ స్థానిక శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య ఆదేశానుసారం.
రాత్రి సమయంలో ద్విచక్ర వాహనాల మీద తిరుగుతూ పట్టణంలో ప్రతి వీధిలో వీధిలైట్లు వెలిగేలా చర్యలు తీసుకున్న మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి తెదేపా నాయకులు ఏచూరి రాము కాసర్ల లక్ష్మీనారాయణ ఏఈ ఫణి శ్రీనివాస్నందిగామ పట్టణంలో ఇంజనీరింగ్ కార్మికుల సమ్మె వల్ల వీధిలైట్లు వెలగక ఇబ్బందులు పడుతున్న ప్రజలు వీధిలైట్లు లేకపోవడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలుసుకొని వెంటనే మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి తెదేపా నాయకులు ఏచూరి రాము కాసర్ల లక్ష్మీనారాయణ ఏఈ ఫణి శ్రీనివాస్ వీరు సచివాలయ సిబ్బంది నీ ప్రైవేట్ ఎలక్ట్రీషన్ ను వెంటపెట్టుకొని ప్రతి వీధి ద్విచక్ర వాహనాల మీద తిరుగుతూ పట్టణంలోని అన్ని పురవీధుల్లో వీధిలైట్లు వెలిగేలా చర్యలు తీసుకున్నారు. తమ సమస్యలు తెలుసుకునీ పరిష్కరించిన మున్సిపల్ చైర్ పర్సన్ ఏచూరి రాము లక్ష్మీ నారాయణ ఏఈ లు చుట్టుపక్కల వీధులలో అన్ని ఏరియాలు పరిశీలించి చర్యలు తీసుకోవాలని సూచించారు.

# ఉప్పాల హారికని పరామర్శించిన మొండితోక జగన్మోహనరావు



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జులై15 (రిపబ్లిక్ న్యూస్)**

కృష్ణా జిల్లా పరిషత్ చైర్పర్సన్ ఉప్పాల హారికని పరామర్శించిన డాక్టర్ మొండితోక జగన్మోహనరావు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు. కృష్ణా జిల్లా పెడన, జిల్లాపరిషత్ చైర్ పర్సన్ ఉప్పల హారిక నివాసంలో ఆమెను మర్యాద పూర్వకంగా కలిసి పరామర్శిం చిన నందిగామ మాజీ శాసనసభ్యుల డాక్టర్ మొండితోక జగన్మోహన రావు ఉమ్మడి కృష్ణా జిల్లా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఇటీవల గుడివాడ నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశా నికి వెళుతున్న కృష్ణా జిల్లా పరిషత్ చైర్పర్సన్ ఉప్పాల హారిక పై టిడిపి జనసేన గూండాలు చేసిన దాడిని డాక్టర్ జగన్మోహనరావు ఖండించారు, ఆమెకు మనో ధైర్యం చెప్పి, పార్టీ శ్రేణులు అండగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు దేవినేని అవినాష్, జగ్గయ్యపేట ఇంచార్జి తన్నీరు నాగేశ్వరావు, మాజీ ఎమ్ ఎల్ ఏ మల్లాది విష్ణు, నందిగామ నియోజకవర్గ జడ్పీటీసీలు, ఎంపీపీలు, ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

# 50 ఏళ్ల క్రితమే నదుల అనుసంధానానికి కె.ఎల్ రావు నాంది పలికారు

## కెఎల్ రావు స్ఫూర్తిని సిఎం చంద్రబాబు నాయుడు కొనసాగిస్తున్నారు

### ప్రఖ్యాత ఇంజనీర్ కె.ఎల్.రావు తెలుగువారు కావడం గర్వకారణం మాజీ మంత్రి దేవినేని ఉమ

### డాక్టర్ కే.ఎల్.రావు జయంతి సందర్భంగా గొల్లపూడిలో నివాళులు

**విజయవాడ రూరల్ (గొల్లపూడి) జులై 15 (రిపబ్లిక్ న్యూస్)**

ప్రఖ్యాత ఇంజనీర్ డాక్టర్ కె.ఎల్. రావు 124వ జయంతి కార్యక్రమం ఎన్టీఆర్ జిల్లా గొల్లపూడి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు స్థానిక నేతలతో కలిసి కే యల్ రావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 50 ఏళ్ల క్రితమే నదుల అనుసంధా నానికి కె.ఎల్ రావు నాంది పలికారని అన్నారు. కెఎల్ రావు స్ఫూర్తిని ప్రధాని నరేంద్ర మోడీ, సిఎం చంద్రబాబు నాయుడు కొనసాగిస్తున్నారని తెలియ జేశారు. ప్రఖ్యాత ఇంజనీర్ కె.ఎల్.రావు తెలుగువారు కావడం గర్వకారణం అని దేవినేని ఉమా ప్రశంసించారు.డాక్టర్ కే.ఎల్.రావు భారతదేశ జలవిద్యుచ్ఛక్తి, నీటిపారుదల రంగాల్లో చేసిన కృషిని కొనియాడారు. డాక్టర్ కే.ఎల్.రావు నాగార్జునసాగర్, దిగువ భవానీ, మాలంపూయ, కోసి, హీరాకుడ్, చంబల్, ఫరక్కా, శ్రీశైలం, తుంగభద్ర వంటి అనేక జలవిద్యుచ్ఛక్తి, నీటిపారుదల ప్రాజెక్టుల రూప



కల్పనలో కీలక పాత్ర పోషించారు. ప్రపంచంలోనే అతిపెద్ద మట్టితో నిర్మితమైన నాగార్జునసాగర్ ఆనకట్ట ఆయన రూపొందించిన గొప్ప సాంకేతిక నైపుణ్యానికి నిదర్శనమని దేవినేని ఉమామహేశ్వర రావు అన్నారు. 1972లో గంగా-కావేరి అనుసంధానాన్ని ప్రతిపాదించిన ఘనత కూడా ఆయనకే దక్కుతుందని గుర్తు చేశారు. 1962 నుండి 1977 వరకు విజయవాడ లోక్సభ నియోజకవర్గం నుండి కాంగ్రేసు పార్టీ అభ్యర్థిగా మూడు పర్యాయాలు ఎన్నికైన కే.ఎల్.రావు, నెహ్రూ, లాల్ బహదూర్ శాస్త్రి, ఇందిరా గాంధీ మంత్రివర్గాల్లో పది సంవచ్ఛరాల పాటు కేంద్ర నీటిపారుదల, విద్యుచ్ఛక్తి శాఖా మంత్రిగా సేవలందించారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారకరామారావు కేఎల్ రావు గురించి మాట్లాడిన మాటలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఆయన స్మృత్యర్థం పులిచింతల ప్రాజెక్టుకు కే.ఎల్.రావు ప్రాజెక్టు అని నామకరణం చేయడం ఆంధ్రప్రదేశ్లో ఒక ఇంజనీర్ పేరును ప్రాజెక్టుకు పెట్టడం ఇదే ప్రథమమని ఆయన పేర్కొన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో డాక్టర్ కే.ఎల్.రావు, శివరామ కృష్ణయ్య, సర్ ఆర్థర్ కాటన్ వంటి మహానుభావుల జయంతులను రాష్ట్ర పండుగలుగా నిర్వహించిన ఘనతను దేవినేని ఉమ ఈ సందర్భంగా స్మరించారు. డాక్టర్ కే.ఎల్.రావు ఆదర్శాలు యువ ఇంజనీర్లకు స్ఫూర్తిదాయకమని, వారి సేవలు దేశానికి చిర స్థాయిగా గుర్తుండిపోతాయని ఆయన అన్నారు.

# మొండితోక అరుణ్ నీ రప్ప రప్పలకు నీ పార్టీ నేతలే భయపడే పరిస్థితి లేదు

### ముందు ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసి నీ నిజాయతీని నిరూపించుకో

### వైఎస్సార్సీపీ ఎమ్మెల్సీ అరుణ్ కుమార్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన తెదేపా మునిసిపల్ కౌన్సిలర్లు



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జులై 15 (రిపబ్లిక్ న్యూస్)**

కంచికచర్ల ఓసీ క్లబ్లో జరిగిన సమావేశంలో వైఎస్సార్సీపీ నాయకులు ఎమ్మెల్సీ అరుణ్ కుమార్ "తిరిగి అధికారంలోకి రాగానే టీడీపీ కార్యకర్తలను రప్ప రప్ప నరుకుతాం "అంటూ చేసిన అప్రజాస్వామిక వ్యాఖ్యలను మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణ కుమారి తెదేపా కౌన్సిలర్లు తీవ్రంగా ఖండించారు. నందిగామ నియోజకవర్గంలో గత ఐదేళ్ల వైసీపీ పాలనలో అవినీతి సోదరులు అరాచకాలతో ప్రజలను ఇబ్బందులకు గురిచేసారు ఇప్పటికీ సిగ్గులేకుండా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారు, ప్రజలు ఓట్లతో బుద్ధి చెప్పిన వైసిపి నాయకులకు సిగ్గురావడం లేదు, ప్రశాంతమైన వాతావరణంలో కూటమి పాలనలో సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా కొనసాగుతుండ గా అది చూసి ఓర్వలేని వైసిపి నేతలు ఇటువంటి దిగజారుడు రాజకీయాలు చేస్తూ ప్రజలను రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేస్తున్నారు. మా అధినేత "చంద్రబాబు, మా అధినాయకురాలు తంగిరాల సౌమ్య నేర్పిన సంస్కారమే మమ్మల్ని ఆపుతోంది. లేదంటే, వైసీపీ నేతల క్రూర రాజకీయాల కు ఎటువంటి తీవ్ర పరిణామా లు ఎదుర్కోవాల్సి వస్తుందో మీ విజ్ఞతకే వదిలేస్తున్నాము. అధికారం కోల్పోయిన తర్వాత కూడా వైసీపీ నాయకులు జగన్ రెడ్డి నేతృత్వంలో అసత్య ఆరోపణలు, రెచ్చగొట్టే వ్యాఖ్య లతో రాష్ట్ర శాంతిని భగ్నం చేయడానికి ప్రయత్నిస్తున్నారని తెలియజేస్తూ ఇంకా జ్ఞానోదయం కాకుండా నోరు అదుపులో పెట్టుకోకపోతే, వైసీపీ నేతలు తీవ్ర పరిణామాలు ఎదుర్కొంటారని మొండితోక సోదరులు వారి తీరు మార్చు కోకపోతే వచ్చిన దారినే మరల తిరుగు ప్రయాణానికి నియోజక వర్గ ప్రజలే ఏర్పాట్లు చేస్తారని హెచ్చరించారు. కార్యక్రమము లో మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణ కుమారి, తెదేపా మునిసిపల్ కౌన్సిలర్లు కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 18న విజయవాడలో మెగా జాబ్ మేళా

### - యువతీయువకులు సద్వినియోగం చేసుకోవాలి - జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, జులై 15 (రిపబ్లిక్ న్యూస్)**

రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించే ఉద్దేశంతో ఈ నెల 18వ తేదీన విజయవాడ మొగల్రాజపురం లోని పీబీ సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. మంగళవారం కలెక్టర్ లక్ష్మీశ అధికారులతో కలిసి జాబ్ మేళా కేలండర్తో పాటు మెగా జాబ్ మేళా పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భం గా కలెక్టర్ మాట్లాడుతూ జాబ్ మేళాలో ఎఫ్ట్రానిక్స్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్, సాండ్ స్పేస్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్, విక్టర్ ఇండియన్ టెక్నికల్ సపోర్ట్ ప్రైవేట్ లిమిటెడ్, ముత్తూట్ మైక్రోఫిన్ లిమిటెడ్, జస్ట్ డయల్ లిమిటెడ్,హెటిరో ల్యాబ్స్ లిమిటెడ్, యాక్సిస్ బ్యాంక్, జోయలుక్కాస్ ఇండియా లిమిటెడ్, ఆర్.ఆర్ ట్రేడర్స్ అండ్ మ్యానుఫ్యాక్చ రర్స్, బ్లూ డార్ట్ ఎక్స్ప్రెస్ లిమిటెడ్, జ్యోతి ఫెసిలిటీ మేనేజ్మెంట్ ప్రైవేట్ లిమిటెడ్, శ్రీ



బాలాజీ గ్లోబల్ ఇన్సూరెన్స్ సొల్యూషన్ ప్రైవేట్ లిమిటెడ్, శ్రీ లక్ష్మీ సాయి ఇంటర్నేషనల్ డెంటల్ కేర్, ముత్తూట్ మినీ ఫైనాన్సియర్స్ లిమిటెడ్, ఫాక్స్ కాన్, ఇన్నోసోర్స్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, కూరాకు ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, ఎస్.వి గ్లోబల్ సొల్యూషన్స్, ముక్కు ఫైనాన్షియల్ కన్సల్టింగ్ ప్రైవేట్ లిమిటెడ్, ఇసుజు మోటార్స్ లిమిటెడ్ వంటి సుమారు 25 కంపెనీలు పాల్గొంటాయని తెలిపారు. ఉద్యోగాలకు పదో తరగతి, ఇంటర్, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ, బీటెక్, బీఫార్మసీ, పీజీ పూర్తిచేసిన 18 నుండి 35 సంవత్సరాల లోపు యువత అర్హులని, ఎంపిక అయిన వారికి మంచి వేతనంతోపాటు ఇతర సౌకర్యాలు ఉంటాయన్నారు. అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించడం ద్వారా ఉద్యోగాలకు ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఆసక్తి, తగిన అర్హతలు గల అభ్యర్థులు ముందుగా https://naipunyam.ap.gov.in/user-registration లింక్ ద్వారా తప్పనిసరిగా తమ పూర్తి వివరాలతో రిజిస్టర్ కావడంతో పాటు, మెగా జాబ్ మేళాకు రెజ్యూమె లేదా బయోడేటా, ఆధార్, ఆధార్కు లింక్ అయిన ఫోన్ నంబర్, పీఏఎన్, సర్టిఫికెట్ల జిరాక్సు కాపీలతో రావాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 9959984226, 9347779032 నంబర్లను సంప్రదించవచ్చని కలెక్టర్ లక్ష్మీశ వివరించారు. కార్యక్రమంలో జిల్లా నైపుణ్యాభి వృద్ధి అధికారి ఎస్. శ్రీనివాసరావు, డీఆర్డీఏ పీడీ కేఎన్వీ నాంచారరావు, గ్రామ, వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి జి.జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# మీ మార్గదర్శమే పేదలకు మేలిమి బంగారం

### - 245 బంగారు కుటుంబాలను దత్తత తీసుకున్న మహానగర్ లయన్స్క్లబ్

### - 180 కుటుంబాలను దత్తత తీసుకున్న అమ్మా అసోసియేషన్

### - ఇదే స్ఫూర్తితో మరింత మంది మార్గదర్శులుగా ముందుకురావాలి

### - జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, జులై 15 (రిపబ్లిక్ న్యూస్)**

సమాజాన్ని పేదరికం నుంచి దూరం చేయాలనే గొప్ప లక్ష్యంతో గౌరవ ముఖ్యమంత్రి దార్శనికతకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం వినూత్నంగా ప్రారంభించిన పీ4 విధానంలో మేము సైతం భాగమవుతామం టూ విజయవాడ మహానగర్ లయన్స్ క్లబ్, ఆంధ్రా మోటార్ మర్చంట్స్ అసోసియేషన్ (అమ్మా)లు ముందుకురావడం అభినందనీయమని. ఈ సంస్థలను స్ఫూర్తిగా తీసుకొని మరింత మంది మార్గదర్శులుగా ముందుకురావాలని జిల్లా



కలెక్టర్ డా.జి.లక్ష్మీశ పిలుపునిచ్చారు. పీ4 విధానం కింద బంగారు కుటుంబాలను దత్తత తీసుకొని ఆ కుటుంబాల అభివృద్ధికి మార్గదర్శిగా వ్యవహరిస్తామని. సుసంపన్న, ఆరోగ్య, ఆనంద ఆంధ్ర సాకారానికి కృషిచేస్తామంటూ ప్రతిజ్ఞ పత్రాలను విజయవాడ మహానగర్ లయన్స్ క్లబ్, ఆంధ్రా మోటార్ మర్చంట్స్ అసోసియేషన్ ప్రతినిధులు మంగళవారం కలెక్టరేట్లో కలెక్టర్ లక్ష్మీశకు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా ఎప్పుడూ లేని విధంగా శూన్య పేదరికం లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పీ4 విధానాన్ని తీసుకొచ్చిందని,. బంగారు కుటుంబాలకు బాసటగా నిలిచేందుకు ముందుకు రావాలని ఇచ్చిన పిలుపునకు చాలామంది వ్యక్తులు, సంస్థలు స్పందించి ముందుకురావడం సంతోషాన్నిస్తోందన్నారు. సమాజం మనకెంతో ఇచ్చింది.. తిరిగి మనం సమాజానికి ఏదో ఒకటి చేయాలనే సంకల్పంతో ఇప్పటికే దాదాపు 1,500 మంది మార్గదర్శులుగా నమోదయ్యార న్నారు. బంగారు కుటుంబాల అవసరాలకు అనుగుణంగా పిల్లలకు నాణ్యమైన విద్య, నైపుణ్యాభివృద్ధి, స్వయం ఉపాధి అవకాశాలు, వైద్య సేవలు తదితరాలకు మార్గదర్శులు మద్దతునిస్తార న్నారు. పీ4 విధానం అమల్లో జిల్లాను అగ్రస్థానంలో నిలిపేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని కలెక్టర్ లక్ష్మీశ పిలుపునిచ్చారు.
కార్యక్రమంలో విజయవాడ మహానగర్ లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ వక్కలగడ్డ భాస్కరరావు, జోన్ ఛైర్పర్సన్ ఎన్వీ గుప్తా, కార్యదర్శి ఎల్.నాగబెనర్జీ, పాస్ట్ ప్రెసిడెంట్స్ ఐ.లక్ష్మణరావు, కందుల నాగేశ్వరరావు, అదేవిధంగా ఆంధ్రా మోటార్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు గారపాటి సతీష్కుమార్, ప్రధాన కార్యదర్శి సుంకర చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు దోనేపూడి దుర్గాప్రసాద్, జీవీ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పాడ తీర ప్రాంత కోత నివారణకు శాశ్వత పరిష్కారం

## రూ. 323 కోట్లతో రక్షణ గోడ నిర్మాణానికి కేంద్రం పచ్చజెండా

## ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ వెల్లడి



**కాకినాడ, జులై15రిపబ్లిక్ న్యూస్ :** కాకినాడ పార్లమెంటు పరిధి, పిఠాపురం నియోజకవర్గంలో ఉప్పాడ తీర ప్రాంతం కోత నివారణకు త్వరలోనే శాశ్వత పరిష్కారం లభించనుందని, రూ. 323 కోట్ల వ్యయంతో శాశ్వత ప్రతిపాదికన రక్షణ గోడ నిర్మించేందుకు కేంద్రం సుముఖత వ్యక్తం చేసినట్లు కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ సముద్ర అలల కారణంగా ఉప్పాడ తీర ప్రాంతం క్రమేపి క్షీణించిపోతుందన్నారు, మూడు దశాబ్దాలుగా ప్రతి యేటా సగటున 1.23 మీటర్లు మేర కోతకు గురవుతుందగా, ఒక్క 2017-18 ఏడాదిలోనే 26.3 మీటర్లు కోతకు గురైందన్నారు. దీనివల్ల తీరప్రాంత గ్రామాలైన ఉప్పాడ,నేమం, అమీనాబాద్, సుబ్బంపేట, కొమరగిరి తదితర మత్స్యకార గ్రామాల ప్రజల జీవనోపాధిపై తీవ్రంగా ప్రభావం చూపుతుందన్నారు. దీంతోపాటు కోత కారణంగా రోడ్లు ధ్వంసమై రాకపోకలు స్తంభించిపోతున్నాయని తెలిపారు. తీర ప్రాంత కోత నివారణకు శాశ్వత పరిష్కారం కోసం ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సూచనలతో కేంద్ర హోంశాఖ ప్రతినిధులను కలిసి చర్చించడంతో పాటు ఈ ఏడాది మార్చి 17న నేషనల్ డిజాస్టర్ మేనేజ్మెంట్ అథారిటీ కి లేఖ రాయడం జరిగిందన్నారు. కోత వల్ల ఎదురవుతున్న నష్టాలను లేఖలో సుదీర్ఘంగా వివరించడంతో పాటు, రక్షణ గోడ నిర్మాణానికి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం నేషనల్ డిజాస్టర్ మేనేజ్మెంట్ అథారిటీ కి అందజేసిన ప్రాజెక్ట్ రిపోర్ట్ ను తక్షణం ఆమోదించాలని కోరడం జరిగిందన్నారు. దీనిపై స్పందించిన కేంద్రం ప్రతిపాదనలను చెన్నైలోని నేషనల్ సెంటర్ ఫర్ పోస్టల్ రీసెర్చ్ కు పంపించగా రూ. 323 కోట్ల వ్యయంతో టెట్రాపాడ్ ల ఆధారంగా శాశ్వత రక్షణ గోడ నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసిందన్నారు. ఈ ప్రతిపాదనలు ఆమోదించేందుకు ఈనెల 30న ఢిల్లీలో కేంద్ర హోం శాఖ కార్యదర్శి అధ్యక్షతన సబ్ కమిటీ సమావేశం కానుందని ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు.

# ఘనంగా గోరింటాకు సంబరాలు



**రాయికల్. జులై 15.( రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల జిల్లారాయికల్ పట్టణంలోని వాసవి మాత ఆలయంలో మంగళవారం పట్టణ ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో గోరింటాకు సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం అధ్యక్షురాలు జిల్లా లావణ్య ప్రధాన కార్యదర్శి స్వప్న కోశాధికారి మాధవి ఉన్నారు.



# భవాని మాత బోనాల సందర్భంగా మాత సన్నిధిలో పాల్గొన్న డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై16రిపబ్లిక్ న్యూస్**
నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండలం ముంకుంద్ నాయక్ తండా లో భవాని మాత బోనాలు మరియు యజ్ఞం పూజలో పాల్గొనీ భవాని దేవాలయంలో అంగరంగ వైభవంగా నిర్వహించిన బోనాల కార్యక్రమానికి హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన లిడిసిసి ప్రధాన కార్యదర్శి పుట్లలో చంద్రశేఖర్ రెడ్డి , వారితోపాటు సర్దార్ మాజీ జడ్పీటీసీ. ప్రకాష్ రాథోడ్ దిశా కమిటీ సభ్యులు. సురేఖ వెంకట్ మాజీ సర్పంచ్.మైపతి. మస్తాన్.రాంకిషన్.లక్ష్మణ్.గార్లకు శాలువాతో సన్మానించారు ఆలయ కమిటీ సభ్యులు తండా భక్తులు తదితరులు పాల్గొన్నారు .



# అంత్యక్రియలకు హాజరైన డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోల చంద్రశేఖర్ రెడ్డి




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై16రిపబ్లిక్ న్యూస్**
నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండల బీంరా గ్రామ ఆప్తులు కాశినాథ్ పటేల్ గారి పెద్దమ్మ అనారోగ్యం తో మృతి చెందిన విషయం తెలుసుకొని ఈరోజు వారి అంత్యక్రియలకు హాజరై పూలమాల వేసి నివాళులు తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు పరామర్శించి దైర్యం గా ఉండాలని తెలియజేసిన లిడీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోల చంద్రశేఖర్ రెడ్డి ,వారితోపాటు బాబు. రమేష్.సుభాష్ పటేల్ పంతులు. రాజు గౌండ. బసప్ప. రాజు తదితరులు పాల్గొన్నారు .



# జాతీయ ఎస్సీ కమిషనర్ సభ్యులు వడ్డేపల్లి రామ్ చందర్ కు భారతీయ అంబేద్కర్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు,పాలకుంట శ్రీనివాసులు ఫిర్యాదు

**(రిపబ్లిక్ న్యూస్) పీలేరు జూలై 15**
అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్నాయుడు పై ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదుకై చర్యలు తీసుకోవాలని జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామ్ చందర్ కు భారతీయ అంబేద్కర్ సేన బృందం కలిసి బాస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలకుంట శ్రీనివాసులు ఫిర్యాదు
నేడు పశ్చిమగోదావరి భీమవరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన సమావేశానికి హాజరైన జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచందర్ గారికి భారతీయ అంబేద్కర్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలకుంట శ్రీనివాసులు అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు పై ఫిర్యాదు చేశారు ఈ సందర్భంగా భారతీయ అంబేద్కర్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలకుంట శ్రీనివాసులు మాట్లాడుతూ మదనపల్లి బుద్ధుని కొండలో విగ్రహం ధ్వంసం చేసిన ఘటనలో నిందితుల పైన చర్యలు తీసుకోకుండా ప్రజా ఉద్యమకారులపై అక్రమ కేసులు కట్టించిన అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు పై అట్రాసిటీ కేసు నమోదు చేసి సస్పెండ్ చేయాలని అదేవిధంగా ప్రజా సంఘ నాయకులపై కట్టిన



అక్రమ కేసులను ఎత్తివేయాలని కోరుతూ వినతి పత్రం సమర్పించారు. అనంతరం జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచందర్ స్పందించి ఆగస్టు నెలలో ఉమ్మడి చిత్తూరు జిల్లా అధికారులతో తిరుపతి కలెక్టర్ కార్యాలయంలో జరిగే సమీక్షా సమావేశాలకు


BHARATIYA AMBEDKAR SENA
ANDHRA PRADESH
4-475, Ayyappa Reddy Colony, Opp. Old Victory School, PILERU ( Town & Mandal), Annamayya Dist. - 517214
CS-11, Sai Model Village, Ramavarappadu, VIJAYAWADA - 520 008, A.P.

హాజరవుతారని సమావేశాల అనంతరం మదనపల్లె బుద్ధుని కొండ సందర్శిస్తానని త్వరలో జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు పై రాష్ట్ర డిజిపి మరియు రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ గారికి విచారణ నిమిత్తం ఆదేశాలు జారీ చేస్తారని తెలిపారు బుద్ధుడి విగ్రహం ధ్వంసం చేసిన ఉన్మాదులపై చట్టపరమైన తగు చర్యలు తీసుకునే విధంగా ఆదేశాలు జారీ చేస్తానని అన్నారని ఈ సందర్భంగా పాలకుంట శ్రీనివాసులు తెలిపారు.

# ప్రభుత్వ శాఖలు చిత్తశుద్ధితో పని చేయాలి

## ప్రజలలో సంతృప్తి స్థాయి పెరిగేలా పనితీరు ఉండాలి -జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్. వి, ఐ.ఎ.ఎస్

**అనంతపురం, కలెక్టరేట్ జులై 15, ( రిపబ్లిక్ న్యూస్ ) :**
ప్రజలకు అందిస్తున్న సేవలు వారి సంతృప్తి మేరకు ఉండేలా చిత్తశుద్ధితో చేపట్టాలని, ఐవిఆర్ఎస్ ద్వారా ప్రజా స్పందన సమీక్ష ఉన్నత స్థాయిలో సమీక్షిస్తున్నారని, అన్ని శాఖల వారి పనితీరు ఆ దిశలో ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ పేర్కొన్నారు.మంగళవారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ లోని మినీ మీటింగ్ హాల్ నుండి డిఆర్డీఏ, సివిల్ సప్లైస్, వైద్య ఆరోగ్య, ఏపీఎస్ఆర్టీసీ, మున్సిపాలిటీ, సర్వే అండ్ ల్యాండ్ అండ్ సర్వే, అన్న క్యాంటీన్లు, విద్యుత్ తదితర సంబంధిత శాఖల పనితీరుకు సంబంధించి ఐవిఆర్ఎస్ ప్రశ్నల అనాలసిస్ సర్వేపై జూమ్ కాన్ఫరెన్స్ ను నిర్వహించి సమీక్షిస్తూ అధికారులకు జిల్లా కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు.

**అవినీతికి తావు లేకుండా బాధ్యతతో పని చేయాలి**

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి శాఖకు సంబంధించిన ఐవిఆర్ఎస్ అనాలిస్ సర్వే సంబంధించి సంబంధిత శాఖలు కంపరేటివ్ పిపిటి తయారు చేసి



పంపాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు అందించాల్సిన సేవలను నాణ్యతగా, అవినీతికి తావు లేకుండా అందిస్తూ సంబంధిత శాఖలు ప్రజలలో మరింత సంతృప్త స్థాయి, పాజిటివ్ రెస్పాన్స్ పెరగడానికి అధికారులు మరింత బాధ్యతతో పని చేయాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో డిఎంహెచ్ఓ, డిసిహెచ్ఎస్, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు, నర్సులు తదితరుల ముఖ ఆధారిత అటెండెన్స్ వేయాలని ఆదేశించారు. అలాగే భూముల సర్వే నందు ముందస్తు నోటీస్ అందించి



సక్రమంగా చేయాలని సూచించారు. మున్సిపల్, పంచాయితీలలో శానిటేషన్, డ్రైనేజీ శుభ్రపరిచే కార్యక్రమాలు రెగ్యులర్ గా సక్రమంగా జరగాలని, పర్యవేక్షించాలని అన్నారు. ఆర్టీసీ లో మెరుగైన చర్యలు తీసుకున్నందుకు ఆర్ఎం ను కలెక్టర్ అభినందించారు. అన్ని శాఖలు వారి సేవలు, విధుల పట్ల నిబద్ధత, అంకిత భావంతో పని చేస్తే మెరుగైన ఫలితాలు ఉంటాయని, ప్రజల సంతృప్త స్థాయి పెరుగుతుందని అన్నారు.

# చిత్తూరు నగరంలో చేపట్టిన డ్రంకన్ డ్రైవ్లో 22మందికి ఫైన్

**చిత్తూర్ 15 జూలై ( రిపబ్లిక్ న్యూస్):**
చిత్తూరు నగరంలో చేపట్టిన డ్రంకన్ డ్రైవ్లో 22 మంది పట్టుబడ్డారు. వీరిని కోర్టులో హాజరుపరిచారు. ఒక్కొక్కరికి రూ. 10వేలు చొప్పున రూ. 2.20 లక్షల జరిమానా విధిస్తూ జడ్జి ఉమాదేవి తీర్పు చెప్పారు. తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు ఉంటాయని ట్రాఫిక్ సీఐ నిత్యబాబు హెచ్చరించారు. మొదటిసారి పట్టుబడితే రూ. 10వేలు, 6నెలలు జైలుశిక్ష, రెండోసారి దొరికితే రూ. 15వేలు, 3 ఏళ్ల జైలుశిక్ష తప్పదన్నారు.



# చిత్తూరులో రైల్వే DSP హర్షిత రైల్వే ప్రయాణికులకు కీలక సూచన

**చిత్తూరు 15 జూలై( రిపబ్లిక్ న్యూస్):**
చిత్తూరు జిల్లాలో రైలు దోపిడీదారులు సోమవారం పట్టుబడ్డారు. ఈ ఘటనపై రైల్వే %DSP% హర్షిత రైల్వే ప్రయాణికులకు మీడియా ద్వారా విలువైన సూచనలు అందించారు. విలువైన ఆభరణాలతో రైల్వే ప్రయాణాలు చేయడం ద్వారా ముఠాకు టార్గెట్ అయ్యే అవకాశం ఉందని సూచించారు. రైలు ప్రయాణం చేసేటప్పుడు విలువైన ఆభరణాలు ధరించి కిటికీలు తెరిచి ఉంచరాదన్నారు. రాత్రి ప్రయాణ సమయాల్లో జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు.




# అభివృద్ధికి అడ్డుపడే నైజం మీది ...అభివృద్ధి చేసే వైనం మాది ...

## తూ తూ విమర్శలకు భయపడం ... బాయ్ బాయ్ జగన్ అంటూ ప్రభంజనం ...

## మేయర్ వసీంపై ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆగ్రహం ...



**అనంతపురం, కార్పొరేషన్, జులై 15 (రిపబ్లిక్ న్యూస్ ) :**
నగరంలో తాము ఏ అభివృద్ధి పని చేయాలన్నా నగర మేయర్ వసీం అడ్డుకుంటున్నారని అభివృద్ధికి అడ్డుపడే నైజం మీదని , అభివృద్ధి చేసే వైనం మాదని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆరోపించారు. సుపరిపాలన తొలి అడుగులో భాగంగా 47వ డివిజన్ రంగస్వామి నగర్ లో ఆయన కార్యక్రమాన్ని నిర్వహించారు. సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ ప్రజలతో మమేకమయ్యారు. సుపాలన తొలి అడుగు కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం నడిమి వంక ప్రాంతాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. ఆ ప్రాంతంలో నిర్మించాల్సిన ప్రొటెక్షన్ వాల్స్, బ్రిడ్జిల గురించి సంబంధిత అధికారులతో చర్చించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంగన్వాడీలో సరుకులు సక్రమంగా అందిస్తున్నారా లేదా అని ఆరా తీశారు. పిల్లలు, వారి తల్లిదండ్రులతో ఎమ్మెల్యే మాట్లాడారు. అంగన్వాడీలో సౌకర్యాలు ఉన్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. పింఛన్ దారులతో మాట్లాడి ఇంటి వద్దకే పింఛన్ వస్తోందా లేదా అని ఆరా తీశారు. ఈ



సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ అక్టోబర్ -2 నాటికి డంపింగ్ యార్డ్ ను పూర్తిగా తరలిస్తామని హామీ ఇచ్చారు. నడిమి వంక, మరువ వంక ప్రొడక్షన్ వాల్స్, బ్రిడ్జి నిర్మాణాలు చేపడతామన్నారు. నేను ఎక్కడ అభివృద్ధి చేశానన్నది మేయర్ పదేపదే ప్రశ్నిస్తున్నారని అయితే ఎక్కడెక్కడ ఎంత మొత్తంలో ఖర్చు చేసి అభివృద్ధి చేశామన్నది పాంప్లెట్ పేపర్ వేసి వివరించామన్నారు. అయినా మేయర్ కు అర్థమైనట్టు లేదన్నారు. తూ తూ మంత్రంగా మాట్లాడే మేయర్ మాటలకు భయపడాల్సిన అవసరం లేదన్నారు. అభివృద్ధి సంక్షేమాలను కూటమి ప్రభుత్వం ప్రజలకు అందిస్తోందన్నారు. రాష్ట్రంలో పాలన అందించలేని గత వైసిపి ప్రభుత్వానికి బాయ్ బాయ్ జగన్ అంటూ ... ప్రజలు కూటమి ప్రభుత్వానికి పట్టం కట్టి ప్రభంజనం సృష్టించారన్నారు. అనంతరం మున్సిపాలిటీలో ఏ అభివృద్ధి పనులకు ప్రపోజల్ పెట్టినా మేయర్ వసీం అడ్డుకుంటున్నారన్నారు. 45 మంది కార్పొరేటర్లు ఉన్నారని, కౌన్సిల్ తీర్మానం చేయాలంటూ దాటవేస్తున్నారని ఆరోపించారు. ఇలాంటి ఆటంకాలను దాటుకుంటూ 118 కోట్ల రూపాయలతో అభివృద్ధి



కార్యక్రమాలు చేసినట్లు తెలిపారు. రానున్న నాలుగేళ్లలో నగరం వైపు రాష్ట్రం మొత్తం చూసేలా అభివృద్ధిని చేసి చేస్తానని స్పష్టం చేశారు.మరోవైపు జగన్ ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని వినాశనం చేసి పది లక్షల కోట్లు అప్పు పెట్టి పోయారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ పూర్తిస్థాయిలో కష్టపడుతూ రాష్ట్రాన్ని మళ్లీ గాడిలో పెట్టారన్నారు. వారిద్దరిపై ప్రజలతో పాటు పెట్టుబడిదారులకు కూడా నమ్మకం ఏర్పడిందన్నారు. అందుకే రాష్ట్రంలో ఏడాది కాలంలోనే 9.50 లక్షలు కోట్ల రూపాయల పెట్టుబడులు, 8.50లక్షలు ఉద్యోగాలు వచ్చాయన్నారు. జిల్లాకు కూడా పెద్ద ఎత్తున పరిశ్రమలు వస్తున్నాయని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో బీసీ సెల్ ప్రతినిధి దలవాయి వెంకటనారాయణ, దలవాయి రమాదేవి,తలారి ఆదినారాయణ, పి ఎల్ ఎన్ మూర్తి, డిష్ నాగరాజు, తెలుగుమహిళా రాష్ట్ర అధికార ప్రతినిధి సంగా తేజస్విని, బల్లా పల్లవి, సరళ, మల్లెల దుర్గేష్, రాయల్ మధు, చేపల హరి, వడ్డే వెంకటేష్, టైలర్ శీన, ఈడీగ నాగభూషణం, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు జర్నలిస్టు హెల్త్ స్కీమ్ పొడిగింపు

## జీవో ఎం.ఎస్ నెం. 77 విడుదల

**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, జులై 15 (రిపబ్లిక్ న్యూస్)**
వర్కింగ్ జర్నలిస్టు హెల్త్ స్కీమ్ 2025%-%26 ఆర్థిక సంవత్సరానికి పొడిగిస్తూ వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంగళవారం జీవో యం.యస్ నెం. 77 ను జారీ చేసినట్లు సమాచార పౌర సంబంధాల శాఖ, సంచాలకులు హిమాన్షు శుక్ల ఒక ప్రకటనలో తెలిపారు. కావున రాష్ట్ర వ్యాప్తంగా అక్రిడిటేషన్లు అమలులో ఉన్న వర్కింగ్ జర్నలిస్టులందరూ ఈ పథకం ప్రీమియం క్రింద రూ. 1250/- www.cfms.ap.gov.in వెబ్ సైట్ ద్వారా ఈ క్రింద తెలిపిన పద్దుకు చెల్లించి లబ్ధి పొందవలసినదిగా సంచాలకులు తెలిపారు.%Head of Account: 8342-00-120-01-03-001-001, DDO Code%: 2703 0802 003 ప్రీమియం చెల్లించిన జర్నలిస్టులు ఒరిజినల్ చలానా, రెన్యూవల్ చేయించుకున్న రాష్ట్ర స్థాయి అక్రిడిటేషన్ జిరాక్స్ కాపీలను విజయవాడ పండిట్ నెహ్రూ బస్టాండ్, ఎన్టీఆర్ అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ లోని రెండవ ఫ్లోర్ లో ఉన్న సమాచార పౌర సంబంధాల శాఖ, సంచాలకుల కార్యాలయంలోనూ, జిల్లా స్థాయి జర్నలిస్టులు సంబంధిత జిల్లా కేంద్రాల్లోని సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో అందజేయా ల్సిందిగా సంచాలకులు హిమాన్షు శుక్ల తెలిపారు.వర్కింగ్ జర్నలిస్టు హెల్త్ స్కీం ప్రీమియం రూ. 2,500 కాగా ఇందులో జర్నలిస్టు వాటా రూ. 1,250, ప్రభుత్వం వాటా రూ. 1,250 అన్నారు. జర్నలిస్టు, భార్య/భర్త, పిల్లలు, జర్నలిస్టుపై ఆధారపడిన తల్లిదండ్రులకు ఈ స్కీమ్ వర్తిస్తుందన్నారు. ఈ స్కీమ్ లో భాగంగా ప్రభుత్వం కార్పస్ ఫండ్ ను నిర్వహిస్తూ జర్నలిస్టుల వైద్య ఖర్చులను డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు విధి విధానాలను అనుసరించి చెల్లిస్తుందన్నారు. జర్నలిస్టు హెల్త్ స్కీమ్ ద్వారా జర్నలిస్టులు, వారిపై ఆధారపడ్డ కుటుంబ సభ్యులకు ఏదైనా అనారోగ్యం సంభవించిన ప్రతిసారి రూ. 2 లక్షల వరకు విలువ చేసే వైద్య సేవలు అందుతాయని, ఇలా సంవత్సర కాలంలో ఎన్నిసార్లైనా పరిమితులు లేకుండా ఈ సదుపాయాన్ని అందిస్తారని తెలిపారు. వర్కింగ్ జర్నలిస్టు హెల్త్ స్కీమ్ ద్వారా జర్నలిస్టు లకు ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ (ఈ హెచ్ యస్) తరహాలో నగదు రహితంగా వైద్య సేవలను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందన్నారు.

# రైతు ఆత్మహత్యలపై పట్టింపు లేని రాష్ట్ర ప్రభుత్వం.

### సంగెపు బొర్రన్న రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షులు ఆదిలాబాద్.





**ఆదిలాబాద్ జిల్లా న్యూస్ బ్యూరో ( ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
బజార్ హత్నూర్ మండలంలోని గత కొన్ని రోజుల క్రితం వర్తమన్నూర్ గ్రామానికి చెందిన మైలా నర్సయ్య అనే రైతు మరియు దేగామ గ్రామానికి చెందిన మేకల విట్టల్ అనే రైతులు ఆత్మహత్య చేసుకున్న కుటుంబాలను రైతు ఆత్మహత్యల నివారణ కమిటీ మరియు రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షులు సంగెపు బొర్రన్న తో పాటు శ్రీకాంత్ తో కలిసి ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబ వివరాలు తను సాగుచేసిన పంటల పెట్టుబడి, దిగుబడులపై వస్తావా పరిశీలన చేస్తూ పంటకు అయినా ఖర్చుల వివరాలను నమోదు చేసుకోవడం జరిగింది. వాస్తవంగా గత రెండు మూడు సంవత్సరాల నుండి అధిక,అత్యల్ప వర్షపాతలు నమోదు కావడంతో తాను ఆశించినంత పంట దిగుబడి రాలేదని మనివేదనకు గురై , ఉరి వేసుకోవడం మరియు పురుగుల మందు చనిపోయారు . ఈ యొక్క కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన GO నంబర్ 194 ప్రకారంగా ఆరు లక్షల రూపాయల పరిహారం ఇచ్చి ఈ కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించే విదంగా ప్రయత్నం చేయవలసిన అవసరం ఉంది.కుటుంబ యజమానురాలికి నెలకు 5000 రూపాయల పెన్షన్ ఇవ్వాలి. వీరి పిల్లలకి ఉన్నతమైనా విద్యాతో పాటు వైద్య సదుపాయాలు ఉచితంగా అందించాలి.గ్రామీణ ప్రాంతాలల్లో వ్యవసాయశాఖవారు మరియు రెవెన్యూ సిబ్బంది కలిసి రైతు ఆత్మహత్యాలు జరుగకుండా అవగాహనా సదస్సులు నిర్వహించాలి. ప్రతి రైతుకి ఆర్థిక భరోసా కల్పించే విదంగా చిరు ధాన్యలపై, ఆకు కూరగాయల సాగును ప్రోత్సహించే విదంగా మరియు నెలసరి ఆదాయం 15,000 రూపాయలు ఉండే విదంగా ప్రయత్నం చేయవలసిన అవసరం ఉందని సంగెపు బొర్రన్న ఒక ప్రకటనలో తెలియజేయడం జరిగింది. ఇందులో పాల్గొన్న రైతులు శ్రీకాంత్, పురుషోత్తం , కిసాన్ మిత్ర ఫీల్డ్ కో ఆర్డినేటర్ షారుక్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# కష్టాల్లో బాధల్లో మేము ఉన్నామంటూ ముందుకు వచ్చిన స్నేహితులు



**రాయికల్. జూలై 15. ( రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల జిల్లా రాయికల్ మండలం భూపతిపూర్ గ్రామానికి చెందిన కండ్ల భూమయ్య కొంతకాలం నుండి అనారోగ్యం పాలై మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న రంజిత్. స్నేహితులు 2006-2007 పదవ తరగతి స్నేహితులు కలిసి 10.000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని భూమయ్య కొడుకు రంజిత్ కు అందించారు. వీరు మాట్లాడుతూ స్నేహమంటే ఆనందంగా. ఉత్సాహంగా గడిపే సమయంలో చూపించడం కాదు. కష్టాల్లో. బాధల్లో ఉన్నప్పుడు వారి పెన్నంటే ఉండి భరోసా కల్పించటం అని అన్నారు. ఈ కార్యక్రమంలో విజయ్. శ్రావణ్. గంగాధర్. రాజ్ కుమార్ ఉన్నారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణ కు హాజరైన ధారాసింగ్




**తాండూరు, జూలై 15 (రిపబ్లిక్ న్యూస్):**
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా మారిన ఫోన్ ట్యాపింగ్ కేసు విషయంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఇందులో భాగంగా తాండూరుకు చెందిన కాంగ్రెస్ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ధారాసింగ్ మంగళవారం విచారణకు హాజరయ్యారు. గత ఎన్నికల సమయంలో పలువురీ ఫోన్లను అప్పటి ప్రభుత్వం ట్యాపింగ్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి ఈ మేరకు రాష్ట్రంలో ఎవరెవరికి ఫోన్ ట్యాపింగ్ చేసారు అనే కోవాలో తాండూరుకు చెందిన పలువురు నాయకుల ఫోన్లు కూడా ట్యాపింగ్ చేయడం జరిగింది దీంతో సిట్ అధికారులు వారిని విచారిస్తున్నారు. ఈ క్రమంలో మంగళవారం ధారాసింగ్ విచారణకు హాజరయ్యారు.హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో సిట్ అధికారులకు ధారాసింగ్ తన వాంగ్మూలం అందించారు. అనంతరం బయటకు వచ్చిన ధారాసింగ్ మాట్లాడుతూ గత శాసన సభ ఎన్నికల్లో తన ఫోన్ ట్యాప్ అయిందని పోలీసులు నిర్ధారణ చేసి కేసు వ్యవహారానికి సంబంధించిన పలు విషయాలు అడిగినట్లు వెల్లడించారు. కేసు విచారణ భాగంగా ఎప్పుడు పిలిచిన పోలీసులకు సహకరిస్తానని తెలిపారు.

## అక్రమంగా అటవి భూమిని సాగు చేస్తే చర్యలు తప్పదు

### ఫారెస్ట్ రేంజ్ అధికారి రాజేందర్



**యాలాల జూలై 15 (రిపబ్లిక్ న్యూస్)**
ప్రజలు ఎవరు కూడా అడవిలోకి అక్రమంగా ప్రవేశించినా అటవీ భూమిని సాగు చేసినా చట్ట పరంగా చర్యలు తప్పవని యాలాల ఫారెస్ట్ రేంజ్ అధికారి రాజేందర్ తెలిపారు. శనివారం యాలాల మండలం రాస్నాం అటవీ ప్రాంతంలో అక్రమంగా ప్రవేశించి దారిని ఏర్పాటు చేసుకున్నారని గుర్తించిన అటవీశాఖ అధికారులు మంగళవారం అటవీ అధికారులు మళ్లీ దారిని మూసి వేయడం జరిగిందనీ యాలాల ఫారెస్ట్ రేంజ్ అధికారి రాజేందర్ తెలిపారు. రాస్నం గ్రామంలో చాలామంది అసైన్మెంట్ పట్టాలని చెబుతూ అటవీ భూమి ని అక్రమంగా సాగు చేయుచూ ప్రతి సంవత్సరం వారి యొక్క సాగును ఎక్కువ చేసుకుంటున్నారని, కొంతమంది అసైన్మెంట్ లేకున్నా అక్రమంగా అటవి భూమి ని సాగు కు పాల్పడుతున్నారని అన్నారు.ఇట్టి వ్యక్తులు వారు సాగు చేస్తున్న భూమి నుండి మాత్రమే వెళ్లవలసిందిగా తెలిపారు. అలా కాకుండా చేస్తే చట్టప్రకారంగా నోటీసులు ఇచ్చి అటవీ భూమిని స్వాధీనం చేసుకుంటామని ఈ విషయమై గ్రామస్తులు అందరూ సహకరించి అడవి మరియు వన్య ప్రాణుల అభివృద్ధికి తోడ్పాటు అందించాలని ఫారెస్ట్ రేంజ్ అధికారి రాజేందర్ తెలిపారు.

## SRNK ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మొక్కలను నాటిన

### బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ఆగ్రోస్ చైర్మెన్ శ్రీ కాసుల బాలరాజు




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై16రిపబ్లిక్ న్యూస్:** బాన్సువాడ పట్టణంలోతెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పచ్చదనాన్ని పెంచి, ఆకుపచ్చని తెలంగాణ లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న 'వన మహోత్సవం-2025' కార్యక్రమంలో బాగంగా అటవి శాఖ ఆధ్వర్యంలో SRNK ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మొక్కలను నాటిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డి , రాష్ట్ర ఆగ్రోస్ చైర్మెన్ శ్రీ కాసుల బాలరాజు ,పాల్గొన్న బాన్సువాడ సబ్ కలెక్టర్ శ్రీమతి కిరణ్మయి గారు,అటవీ శాఖ సబ్ DFO బీర్కూర్ మండల మార్కెట్ కమిటీ అధ్యక్షులు శ్రీమతి దుర్గం శ్యామల శ్రీనివాస్ గారు, SRNK కాలేజ్ ప్రిన్సిపల్, నర్సింగ్ కాలేజీ ప్రిన్సిపాల్, కాలేజ్ అధ్యాపకులు, ఇతర అధికారులు,బాన్సువాడ పట్టణ నాయకులు, ప్రజాప్రతినిధులు, SRNK కాలేజ్, నర్సింగ్ కాలేజీ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎనిమిది మందిపై కేసు నమోదు

**మహానంది, జూలై 15,( రిపబ్లిక్ న్యూస్):**
గాజులపల్లె గ్రామంలోని సచివాలయం-2 సమీపంలో నివసిస్తున్న రెండు వర్గాల మధ్య చోటు చేసుకున్న గొడవలో ఎనిమిది మందిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రామ్మోహన్ రెడ్డి తెలిపారు. మేకల వెంకటేశ్వర్లు, గుడెపోగుల వీరయ్య వర్గాల మధ్య మంగళవారం గొడవ చోటు చేసుకుందన్నారు. దీంతో ఇరువురు ఫిర్యాదు మేరకు ఎనిమిది మందిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రామ్మోహన్ రెడ్డి తెలిపారు. పాత విషయాలు మనసులో పెట్టుకుని ఇరు వర్గాలు ఒకరికొకరు గొడవపడి ప్రజాశాంతికి భంగం కలిగించడంతో కేసు నమోదు చేశామన్నారు.

# జగిత్యాల్ కరీంనగర్ రహదారి విస్తరించరా !







**రాయికల్. జూలై15.( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా అదిలాబాద్ కరీంనగర్ నిజామాబాద్ సరిహద్దులు కలిగి వున్నా రహదారులు మాత్రం అధ్వానంగా ఉన్నాయి జగిత్యాల నుండి కరీంనగర్ జగిత్యాల నుండి నిజామాబాద్ జగిత్యాల నుండి మంచిర్యాల్ రాయికల్ నుండి నిర్మల్ వరకు రోడ్డు మాత్రం విస్తరణ జరగలేదు ఎందుకు ఈ విధంగా వెనుకబడి ఉంది మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఎన్నో సంవత్సరం నుండి ఎమ్మెల్యేగా ఉంటూ ఈ జిల్లా రోడ్డు మాత్రం పట్టించుకోలేదు అని ప్రజలంటున్నారు ఇదిలా ఉండగా జగిత్యాల కరీంనగర్ రోడ్డు మాత్రం నాలుగు లైన్ల రోడ్డు చేయాలని ప్రజలు అంటున్నారు ప్రభుత్వంలో ఉన్న కూడా స్థానిక ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కూడా ఈ నియోజకవర్గాన్ని పట్టించుకునే విధంగా లేదు ఎందుకంటే ఈ మధ్యలో జీవన్ రెడ్డి టిఆర్ఎస్ నుంచి వచ్చిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్ వ్యతిరేకిస్తున్నారు వారి సమయాన్ని మాత్రం వారి తిట్టుకోవడంలో సరిపోతుంది మరి జగిత్యాల నియోజకవర్గంప్రజలు చేసిన పాపం ఏంది ? ఇద్దరి మధ్యన సంజయ్ జీవన మధ్య ప్రజలు ఇబ్బంది పడుతున్నారు అలాగే కాంగ్రెస్ కార్యకర్తలు కూడా ఇప్పటివరకు మార్కెట్ కమిటీ చైర్మన్ గాని ఇందిరమ్మ గృహాలు గాని జగిత్యాల నియోజకవర్గం లో పంపిణీ జరగలేదు ఏదేమైనా కాంగ్రెస్ కార్యకర్తలు అటు అధిష్టాన వర్గం తల పట్టుకుంటున్నారు
ఇప్పటికైనా జగిత్యాల కరీంనగర్ రోడ్డును అలాగే నిజాంబాద్ జగిత్యాల రోడ్డు ను నాలుగు లైన్ల రోడ్ చేయాలని ప్రజలు కోరుతున్నారు

## ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారాని కై పోరాటం

### శాసనమండలిలో ఉపాధ్యాయ గొంతుక తపస్. -తపస్ నియోజకవర్గ కన్వీనర్ శ్రీశైలం.




**తాండూరు, జూలై 15 (రిపబ్లిక్ న్యూస్)**
ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల పై నిర్విరామంగా తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం పోరాటం చేస్తుందని తాండూరు నియోజకవర్గ తపస్ కన్వీనర్ శ్రీశైలం అన్నారు.తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం సభ్యత్వ అభియాన్ లో భాగంగా మంగళవారం
తాండూరు మండలంలోని పలు పాఠశాలలను సందర్శించి సభ్యత్వ నమోదు చేశారు. ఈ సందర్భంగా తాండూరు నియోజకవర్గ కన్వీనర్ శ్రీశైలం మాట్లాడుతూ... ఉపాధ్యాయుల సమస్యలపై శాసనమండలిలో ప్రభుత్వాన్ని నిలదీస్తూ, విద్యారంగ సమస్యలపై పోరాటం చేయడానికి తపస్ మద్దతుతో గెలిచిన ఇద్దరూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీలు , ఏవిఎన్ రెడ్డి , మల్క కొమరయ్య కృషి చేస్తున్నారని అన్నారు. విద్యారంగ సమస్యల పై ఎల్లప్పుడు ముందుండి పోరాడే తత్వం తపాస్ కు ఉందని అన్నారు. ఉద్యోగుల సరెండర్ బిల్లులు, డిఏ బకాయిలు బిల్లులను పెండింగ్లో పెట్టి సకాలంలో చెల్లించడం లేదని వాటిని ఏ నెలకు ఆ నెల చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే మధ్యాహ్న భోజన నిర్వహణ సరిగా జరగాలంటే , మధ్యాహ్న భోజనం నిర్వాహకులకు బిల్లులు సకాలంలో చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం తపస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆనందం మాట్లాడుతూ.. తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం విద్యార్థుల్లో జాతీయ భావాన్ని పెంపొందిస్తూ విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేస్తుందని ఇందుకు ఉపాధ్యాయుల సభ్యత్వం ద్వారా మద్దతు ఇవ్వాలని, ఉపాధ్యాయ సమస్యల కోసం పోరాడుతుందని అందుకు ఉపాధ్యాయుల సహకారం ఎంతో ఉందని పేర్కొన్నారు.
ఈ తపస్ సభ్యత్వ అభియాన్ లో తాండూర్ మండల అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శి సుంకరి రవి, వినోద్, జిల్లా ఉపాధ్యక్షులు వడిచర్ల సత్యం, మాణిక్ రావు, కృష్ణ కుమార్ బుగ్గప్ప తదితరులు పాల్గొన్నారు.

# పరిశ్రమలో భద్రత ప్రమాణాలు పాటించని యాజమాన్యాలపై కఠినమైన చర్యలు తీసుకోవాలి

**సిగాచి యాజమాన్యం నిర్లక్ష్యంతోనే పరిశ్రమలో ఘోర ప్రమాదం జరిగి కార్మికులు మృత్యువాత పడ్డారు**

**మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు కోటి రూపాయలు నష్టపరిహారం వెంటనే ఇవ్వాలి**

**సిగాచి పరిశ్రమ యాజమాన్యం అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలి**

**సిఐటియు రాష్ట్ర కార్యదర్శి జే. వెంకటేష్**

**కలెక్టరేట్ ముందు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ధర్నా**




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై16రిపబ్లిక్ న్యూస్**
పరిశ్రమల్లో భద్రత ప్రమాణాలు పాటించని యాజమాన్యాలపై కఠినమైన చర్యలు తీసుకోవాలని, సిగాచి పరిశ్రమ యాజమాన్యం నిర్లక్ష్యంతోనే ఘోర ప్రమాదం జరిగి 53 మంది కార్మికులు మృత్యువాత పడ్డారని, పరిశ్రమ యాజమాన్యాన్ని వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని, మృతి చెందిన కార్మిక కుటుంబాలకు కోటి రూపాయలు, గాయపడిన వారికి 50 లక్షలు నష్టపరిహారం వెంటనే ఇవ్వాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి జే వెంకటేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈరోజు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అతిమేల మానిక్ అధ్యక్షతన సంగారెడ్డి కలెక్టరేట్ ఎదుట ధర్నా జరిగింది.. అనంతరం కలెక్టరేట్ ఏవో కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది..
ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిఐటియు రాష్ట్ర కార్యదర్శి జే వెంకటేష్ హాజరై మాట్లాడుతూ... సిగాచి పరిశ్రమలో జరిగిన ఘోర ప్రమాదంలో 53 మంది కార్మికులు మృత్యువాత పడి15 రోజులు దాటినా నేటికీ పరిశ్రమ యాజమాన్యం ను ఎందుకు అరెస్టు చేయలేదని ప్రశ్నించారు. ఇందులో ఇప్పటికీ ఎనిమిది మంది ఆచూకీ దొరికిలేదని అన్నారు. యాజమాన్యంతో ప్రభుత్వానికి ఏమైనా లాలుచి ఉందా అని అన్నారు.. పరిశ్రమలో ప్రమాదాలకు యాజమాన్యాలదే బాధ్యత అని అన్నారు. యాజమాన్యాలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుకూలమైన విధానాలు తేవడంతో ప్రమాదాలు జరగడానికి కారణం అవుతున్నాయని అన్నారు. పరిశ్రమలను తనిఖీలు చేయవలసిన ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ అధికారులు యాజమాన్యాలు ఇచ్చే మాముళ్ళ మత్తులో మునిగి తేలాడుతున్నారని అన్నారు. వీళ్లకు కార్మికుల ప్రాణాలు అంటే లెక్క లేదని అన్నారు.. కార్మిక భద్రత పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న యాజమాన్యాలపై కఠినమైన చర్యలు తీసుకోవాలని, డిమాండ్ చేశారు.. సిగాచి పరిశ్రమ జరిగిన దుర్ఘటన చూసిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించాలని అన్నారు. లేని పక్షంలో కార్మికుల పోరాటాలను ఉదృతం చేస్తామని హెచ్చరించారు. సిగాచి పరిశ్రమ ప్రమాదంలో మృతిచెందిన కార్మిక కుటుంబాలకు కోటి, గాయపడ్డ క్షతగాత్రులకు 50 లక్షలు రూపాయలు ఇవ్వాలని, సిగాచి యాజమాన్యం అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని, ప్రమాదానికి కారణమైన ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ అధికారులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి జి సాయిలు, సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు కే రాజయ్య, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పాండురంగారెడ్డి, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎం యాదగిరి, ఐఎఫ్టియు జిల్లా నాయకులు సురేష్ సందీప్ తదితరులు కార్మికులు పాల్గొన్నారు.

# మైనారిటీల పురోభివృద్ధికి విస్తృత చర్యలు

## సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం కృషి రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ వెల్లడి

## కేంద్ర పథకాల సమర్థ వినియోగం, హజ్ - 2026, వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ, ఉపాధి రుణాలు పై మంత్రి ఫరూక్ సమీక్ష

**అమరావతి జులై 15(రిపబ్లిక్ న్యూస్) :** రాష్ట్రంలోని మైనారిటీ వర్గాల పురోభివృద్ధి కి ప్రణాళికా బద్ధంగా కూటమి ప్రభుత్వం విస్తృత చర్యలు చేపట్టి ముందుకు సాగుతున్నట్లు రాష్ట్ర న్యాయ,మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. మంగళవారం వెలగపూడి సచివాలయంలోని మూడవ బ్లాక్ లో మైనారిటీ మంత్రిత్వ శాఖ పేషీ కార్యాలయంలో మైనారిటీ శాఖ కార్యదర్శి సిహెచ్ శ్రీధర్, వివిధ విభాగాల ఉన్నతాధికారులతో మంత్రి ఫరూక్ సమీక్ష చేశారు. మైనారిటీ సంక్షేమ శాఖ ద్వారా చేపట్టిన వివిధ అభివృద్ధి పనుల పురోగతి, వివిధ భవనాల నిర్మాణ పనుల పూర్తికి నిధుల వినియోగం, ప్రధాన మంత్రి విరాసత్ క సంవర్ధన్ ( పీఎం వికాస్ ), ప్రధానమంత్రి జన్ వికాస్ కార్యక్రమం ( పీఎంజేవీకే ), జాతీయ మైనారిటీల అభివృద్ధి ఆర్థిక సంస్థ ( ఎన్ ఎం డి ఎఫ్ సి ) పథకాల ద్వారా రాష్ట్రానికి వచ్చే నిధుల వినియోగం, హజ్ -2026 యాత్రకు తీసుకొనే ముందస్తు చర్యల ప్రణాళిక,వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ, పురోభివృద్ధికి చర్యలు, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధి రుణాల పంపిణీ, తదితర అంశాలపై మైనారిటీ సంక్షేమ శాఖ విభాగాలు ఏ విధంగా ముందుకు సాగుతున్నాయన్న విషయాలపై మంత్రి



ఫరూక్ సుదీర్ఘంగా సమీక్ష చేశారు. మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఎండి యాకుబ్ భాష,వక్ఫ్ బోర్డు సీఈవో మహమ్మద్ అలీ, క్రిస్టియన్ ఫైనాన్స్ కార్పొరేషన్ మేనేజర్ లు తదితరులు తమ విభాగాల పరిధిలో అమలవుతున్న, తీసుకుంటున్న చర్యలను మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ హజ్ యాత్రకు రాష్ట్రం నుండి వెళ్లిన 1618 మంది యాత్రికులకు కూటమి ప్రభుత్వం నేతృత్వంలో అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. హజ్ యాత్రలో సౌకర్యాల కల్పన పర్యవేక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఇన్ స్పెక్టర్లను పంపి , హైదరాబాద్, బెంగళూరు ఎంబార్ కేషన్ సెంటర్ల ద్వారా వెళ్లిన యాత్రికులందరూ విజయవంతంగా యాత్ర ముగిసేలా ప్రభుత్వం నిరంతరంగా పర్యవేక్షించిందని తెలిపారు.హజ్ -2026 కు అవసరమైన అన్ని ముందస్తు చర్యలకు వెంటనే శ్రీకారం చుట్టాలని అధికారులను మంత్రి ఆదేశించారు. రాష్ట్రంలోని మైనారిటీల సంక్షేమానికి సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్న విషయానికి అనుగుణంగా మైనారిటీ అనుబంధ సంక్షేమ విభాగాలన్నీ పనిచేయాలని ఆదేశించారు. కేంద్ర మైనారిటీ పథకాలను కూడా సమర్థవంతంగా వినియోగించుకునే%శీ%దుకు సమన్వయంతో ముందుకు సాగాలని పేర్కొన్నారు . మైనార్టీల ఆర్థిక ఉన్నతి కోసం, స్వయం ఉపాధి కల్పన కోసం నైపుణ్య అభివృద్ధి శిక్షణతో పాటు, సరళీకృతమైన విధానాలతో రుణాలను బ్యాంకుల ద్వారా అందించడం, రాయితీకి సంబంధించిన అంశాలపై అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఫరూక్ అధికారులను ఆదేశించారు. వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకు ప్రభుత్వం అన్ని చర్యలను అమలు చేయడం జరుగుతుందని, అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకోవడంతోపాటు, ఉన్న ఆస్తులను ఏ విధంగా వినియోగించుకొని అభివృద్ధి, ఆదాయం సమకూరేలా తీసుకునే చర్యలపై మైనారిటీ సంక్షేమ, అనుబంధ విభాగాల అధికారులకు మంత్రి ఫరూక్ దిశా నిర్దేశం చేశారు.

# ప్రభుత్వ ఐటిఐ నందు రెండవ విడత ప్రవేశములకు గడువు పొడగింపు

**నంద్యాల జులై 15( రిపబ్లిక్ న్యూస్) :**నంద్యాల ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థలో రెండవ విడత ప్రవేశములకు గడువు పొడగించినట్లు కళశాల ప్రిన్సిపాల్ పి.ప్రసాద్ తెలిపారు. నంద్యాల ప్రభుత్వ ఐటిఐ లో చేరదలుచుకున్న విద్యార్థిని, విద్యార్థులు జులై 20 వ తేది సాయంత్రం లోపు **iti.ap.gov.in** అను వెబ్‌సైట్ లో ధరఖాస్తు చేసుకోగలరు. వెబ్‌సైట్ లో దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు జులై 22 వ తేది లోపు నంద్యాల ప్రభుత్వ ఐటిఐ నందు తమ సర్టిఫికేట్లు వెరిఫికేషన్ చేసుకోవాలని తెలిపారు. సర్టిఫికెట్లను వెరిఫికేషన్ చేయించుకున్న విద్యార్థులు జులై 23 వ తేది ఉదయం 10:00 గంటలకు నంద్యాల ప్రభుత్వ ఐటిఐలో జరుగు కౌన్సిలింగ్ నకు విద్యార్థులు తమ ఒరిజినల్ సర్టిఫికేట్లతో హజరు కావాలని ప్రిన్సిపాల్ కోరారు. 10 వ తరగతి పాస్ %ఎ% ఫెయిల్ అయిన విద్యార్థులు అందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోగలరు.

**ఒక సంవత్సరం కోర్సులు** 1.మెకానిక్ డీజిల్ 2.వెల్డర్

**రెండు సంవత్సరాల కోర్సులు**1. డ్రాఫ్ట్స్ మెన్ సివిల్2. ఎలక్ట్రీషియన్ 3. ఫిట్టర్ 4. రెఫ్రిజిరేషన్ అండ్ ఎయిర్ కండిషనింగ్ టెక్

పెట్రోల్ బంక్ ఏదురుగా, రోడ్ నూనెపల్లి నంద్యాల లో ప్రిన్సిపాల్ తో 9866022451,9666712370, 9581255243. ఈ నెంబర్లను సంప్రదించగలరు

# లంపి స్కిన్ టీకాలు తప్పనిసరిగా వేయించాలి

## - ఏడి డాక్టర్ ఏ.వెంకటేశ్వర్లు



**బండి ఆత్మకూరు, జులై 15 (రిపబ్లిక్ న్యూస్): -** ప్రాణాంతకమైన లంపి స్కిన్ వ్యాక్సినేషన్ పశువులకు తప్పనిసరిగా చేయించాలని వెలుగోడు సహాయ సంచాలకులు డాక్టర్ ఏ.వెంకటేశ్వర్లు తెలిపారు. మంగళవారం ఆయన మండలంలోని పెద్ద దేవలాపురం గ్రామంలో పశు వైద్యాధికారి డాక్టర్.అనూష ఆధ్వర్యంలో జరుగుతున్న లంపి స్కిన్ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన పాడి రైతులకు పలు సూచనలు చేశారు. ముఖ్యంగా లంపి స్కిన్ వ్యాధి తెల్ల పశువులకు సోకే అవకాశం ఎక్కువగా ఉందన్నారు. ఈ వ్యాధి సోకిన పశువుల్లో తీవ్రమైన జ్వరం, చర్మం మీద దద్దుర్లు, ముక్కు నుండి స్రావాలు కారడం, కాళ్ల వాపు, జబ్బ వాపు వంటి లక్షణాలు కనిపిస్తాయన్నారు. ఈ వ్యాధి దూడలపై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. మరణాల శాతం కూడా అధికంగానే ఉంటుందని ఏడిఏ వివరించారు. వ్యాధి సోకిన పశువులను వ్యాధి సోకని పశువులకు దూరంగా ఉంచాలన్నారు. వాటికి క్రమం తప్పకుండా చికిత్స చేయించాలని ఆయన రైతులకు సూచించారు. అలాగే మండలంలోని ఈర్నపాడు గ్రామంలో పార్నపల్లి పశు వైద్యాధికారి డాక్టర్.జోస్న ఆధ్వర్యంలో పశువులకు లంపి స్కిన్ టీకాలు వేశారు. ఆయా గ్రామాల్లో జరిగిన ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది సమీరా, ఉమా, జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలు ట్రాఫిక్‌కు డ్రోన్లతో కళ్లెం



## ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాలపై వినూత్న చర్యలు -ట్రాఫిక్ సి ఐ మన్సూరుద్దిన్ ఆద్వర్యం లో ట్రయల్ రన్



**కర్నూలు ప్రతినిధి, జులై 15(రిపబ్లిక్ న్యూస్)**
కర్నూలు నగరంలో ట్రాఫిక్ నియంత్రణ కోసం పోలీసులు హైటెక్ పద్ధతులను వినియోగించటం ప్రారంభించారు. ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు, డీఎస్పీ బాబు ప్రసాద్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ నియంత్రణపై డ్రోన్ ట్రయల్ చేపట్టారు.ఈ చర్యలో భాగంగా నగరంలోని ముఖ్య కూడళ్లలో డ్రోన్ కెమెరాల సహాయంతో ట్రిపుల్ రైడింగ్, సెల్‌ఫోన్ వాడుతూ వాహనం నడపడం, సిగ్నల్ దాటడం, తప్పు మార్గాల్లో ప్రయాణించడం, మైనర్ల డ్రైవింగ్ వంటి నిబంధనల ఉల్లంఘనలను గుర్తించారు. డ్రోన్ ఫుటేజీ ఆధారంగా నిబంధనలు అతిక్రమించిన వాహనదారులపై తక్షణ చర్యలు తీసుకునే విధంగా చర్యలు చేపట్టారు.రాజ్ విహార్, బుధవారపేట, సీ క్యాంప్, గాయత్రీ ఎస్టేట్స్, బళ్లారి చౌరస్తా వంటి రద్దీ కూడళ్లలో ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల ప్రవాహం సాఫీగా సాగేందుకు డ్రోన్ కెమెరాల ద్వారా ప్రత్యక్ష పర్యవేక్షణ జరిగింది. ఇది ట్రాఫిక్ నిర్వహణలో కొత్త దిశగా ముందడుగు వేస్తోందని పోలీసులు తెలిపారు.
ట్రాఫిక్ సీఐ మన్సూరుద్దీన్ ఆధ్వర్యంలో ఈ డ్రోన్ ట్రయల్ విజయవంతంగా సాగింది. త్వరలో నగరంలో ఇతర కీలక కూడళ్లలో కూడా ఇదే విధానాన్ని



# బంగారు కుటుంబాలుగా తీర్చిదిద్దాలి

## - తహసిల్దార్ పద్మావతి



**బండి ఆత్మకూరు, జులై 15, (రిపబ్లిక్ న్యూస్):-** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పి4 పబ్లిక్, ప్రైవేట్, ప్రజల భాగస్వామ్యంతో బంగారు కుటుంబాలుగా తీర్చిదిద్దడానికి ఆసక్తిగల ప్రజలు ముందుకు రావాలని తహసిల్దార్ పద్మావతి పిలుపునిచ్చారు.ఇది వరకే బంగారు కుటుంబాలను ప్రభుత్వం గుర్తించడం జరిగిందని తహసిల్దార్ తెలిపారు. ఇందులో భాగంగా మంగళవారం తహసిల్దార్ ఇతర సిబ్బందితో కలిసి మండలంలోని నారపరెడ్డి కుంట చెంచుగూడెంలో పర్యటించి చెంచుల జీవనస్థితిగతులపై ఆరా తీశారు. అనంతరం చిన్నదేవలాపురంలోని గ్రామ సచివాలయంలో గ్రామసభ నిర్వహించారు.అందరికీ డబ్బు సహాయమే లేకుండా బంగారు కుటుంబాలకి ఇతర మార్గాల ద్వారా చేయూత అందించాలని ఆమె కోరారు. ముఖ్యంగా ఫ్యాక్టరీ యజమానులు, ప్రైవేట్ స్కూలు యాజమాన్యం, సినిమా థియేటర్ల యాజమాన్యాలు, పెట్రోల్ బంక్ యాజమాన్యం, ఎన్జీవోస్, ఎన్ఆర్ఐ వంటి సమాజంలో గుర్తింపు కలిగిన వ్యక్తులు, సంస్థలు, ఆర్థికంగా బలంగా ఉన్నటువంటి వారు ఎవరైనా బంగారు కుటుంబాలకు తమ వంతు సహాయ, సహకారాలు అందించి ఆర్థిక భరోసా కల్పించేందుకు ముందుకు రావాలని తహసిల్దార్ సూచించారు. ధన సాయమే కాకుండా స్కిల్ డెవలప్మెంట్, మెడికల్ సపోర్ట్, గిరిజన కుటుంబాలకు వైద్య సేవ వంటి కార్యక్రమాలతో కూడా వారిని ఆదుకోవచ్చున్నారు. బ్యాంకు ద్వారా రుణాలు ఇప్పించి కిరాణా కొట్టు ఏర్పాటుకు సహకారం అందించి వారికి ఆర్థిక భరోసా కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆమె విన్నవించారు. ఈ గ్రామ సభలో గ్రామ సర్పంచ్ ఆవులపాటి మధు, ఆర్ ఐ నరసింహులు, వీఆర్వో నాగేశ్వర రావు , వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు

## 72 మెట్రిక్ టన్నుల ఎరువుల అమ్మకాలు నిలుపుదల..



**రికార్డులు పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారుల దృశ్యం**



**గోదాంలో తనిఖీ చేస్తున్న వ్యవసాయ అధికారులు**

**బండి ఆత్మకూరు,జులై 15, (రిపబ్లిక్ న్యూస్):-** బండి ఆత్మకూరు మండలంలోని పురుగుమందులు,ఎరువుల దుకాణాల్లో వ్యవసాయ అధికారులు మెరుపు దాడులు నిర్వహించారు. వ్యవసాయ శాఖ కమిషనర్, డైరెక్టర్ ఆదేశాల మేరకు రాష్ట్రస్థాయి తనిఖీ బృందం మంగళవారం మండలంలోని పలు దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ తనిఖీలో రాష్ట్ర స్థాయి తనిఖీ బృందం సభ్యులైనటువంటి కమలాపురం సహాయ వ్యవసాయ సంచాలకులు నరసింహారెడ్డి, అనంతపురం విజిలెన్స్ ఎస్సై గోపాలుడులు స్థానిక మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ తో ఎరువులు, పురుగు మందుల దుకాణాలు, గోడౌన్లలో తనిఖీ చేసి ఎరువుల నిల్వలను స్టాక్ రిజిస్టర్ తనిఖీ చేశారు.ఎరువులు, పురుగుమందుల క్రయవిక్రయాలకు సంబంధించి వివిధ రకాల అనుమతి పత్రాలను పరిశీలించారు.ఈ తనిఖీలో భాగంగా స్థానిక ఓంకారేశ్వర ఫర్టిలైజర్స్ నందు రూ.12 లక్షలు, దుర్గ భవాని ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ దుకాణంలో రూ 70 వేల రూపాయల విలువైన ఎరువులకు సరైన ధ్రువపత్రాలు చూపించకపోవడంతో వాటి అమ్మకాలు తాత్కాలికంగా నిలుపుదల చేసినట్లు మండల వ్యవసాయ అధికారి తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎఫ్.సీ.ఓ 1985 చట్టం ప్రకారం వ్యాపారం నిర్వహించు కోవాలని సూచించారు. ముఖ్యంగా దుకాణాల్లో, గోడౌన్లలో స్టాక్ నిలువలను ప్రతిరోజు మండల వ్యవసాయ అధికారులకు తెలియజేయాలని తెలిపారు. అలాగే దుకాణంలో స్టాక్ రిజిస్టర్లు, స్టాక్ బోర్డులను ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలనీ ఆదేశించారు. నంద్యాల జిల్లాకు కేటాయించిన ఎరువులను నంద్యాల జిల్లాలోనే విక్రయించాలని వారు దుకాణం దారులను హెచ్చరించారు. అదే విధంగా స్టాక్ రిజిస్టర్, బిల్లు పుస్తకాలు సక్రమంగా నిర్వహించాలన్నారు. చట్టాన్ని ఉల్లంఘించి ఎవరైనా వ్యాపారం నిర్వహిస్తే అలాంటి వారి షాపుల లైసెన్సులు రద్దు చేస్తామని గట్టిగా హెచ్చరించారు.ఈ తనిఖీల్లో వారితో పాటు నంద్యాల మండల వ్యవసాయ అధికారి ప్రసాద్ రావు పాల్గొన్నారు.

# ఎఫ్ సీ ఓ చట్టం మేరకు వ్యాపారం నిర్వహించాలి





**మహానంది, జూలై 15,( రిపబ్లిక్ న్యూస్):**
ఎరువులు, పురుగుల మందుల దుకాణం దారులు FCO 1985 చట్టం ప్రకారం వ్యాపారం నిర్వహించు కోవాలని స్టాక్ నిలువలను ప్రతిరోజు మండల వ్యవసాయ అధికారులకు తెలియచేయాలని రాష్ట్ర విజిలెన్స్ ఏడీఏ నరసింహారెడ్డి తెలిపారు. బుక్కాపురం లోని ఎరువులు, పురుగు మందులు దుకాణంలో మంగళవారం తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అలాగే స్టాక్ రిజిస్టర్లు, స్టాక్ బోర్డులను ప్రతిరోజు అప్డేట్ చేయాలన్నారు. ఎరువులను, పురుగుమందులను MRP ధరల కంటే అధికంగా విక్రయిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. మందులు కొనుగోలు చేసిన ప్రతి రైతుకు రసీదు తప్పనిసరిగా ఇవ్వాలన్నారు. రైతులు తప్పకుండా ఈపాస్ మిషన్ ద్వారానే ఎరువులను విక్రయించాలని సూచించారు. ప్రభుత్వం నుంచి అనుమతి పొందిన ఎరువులు, పురుగుమందులను మాత్రమే విక్రయించాలని హెచ్చరించారు. చట్టాన్ని ఉల్లంఘించి ఎవరైనా వ్యాపారం నిర్వహిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. తనిఖీలో విజిలెన్స్ ఎస్సై గోపాలుడు, మహానంది మండల వ్యవసాయ అధికారి నాగేశ్వర రెడ్డి, నంద్యాల మండల వ్యవసాయ అధికారి ప్రసాదరావు పాల్గొన్నారు.

# మహానందీశ్వర దంపతులకు ఆషాఢమాసం చీరసారె

## - కన్నులపండుగగా శ్రీ కామేశ్వరీ, మహానందీశ్వర దంపతుల కళ్యాణం





**-మహానంది, జూలై 15, (రిపబ్లిక్ న్యూస్)**
మహానందిలో కొలువైన శ్రీ కామేశ్వరీ దేవి అమ్మవారికి మహానంది గ్రామానికి చెందిన ఆర్యవైశ్య సంఘం నాయకులు, గ్రామస్తులు మంగళవారం ఆషాఢమాసపు పుట్టింటి పట్టుచీర, సారె కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మహానంది క్షేత్ర పరిధిలోని వ్యాపారులు భవనాశి ఎల్లయ్య, లక్ష్మి సుధామణి, భవనాశి రమణయ్య,మంజులవాణి వేంకటరమణ, సుహాసిని, మాజీ ధర్మకర్త గంగిశెట్టి మల్లిఖార్జున,అమృత దంపతులుతోపాటు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. అమ్మవారికి పట్టువస్త్రాలు, గాజులు, పసుపు కొమ్ములు, కొబ్బరిగిన్నెలు, సౌభాగ్య ద్రవ్యాలతో కూడిన వడిబియ్యం, గోరింటాకు, పళ్ళు, తమలపాకులు సమర్పించారు. కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ అంబటి శశిధర్ రెడ్డి, వేదపండితులు రవిశంకర అవధాని, టెంపుల్ ఇన్స్పెక్టర్ నాగమల్లయ్య, ఆలయ ముఖ్య అర్చకులు పాల్గొన్నారు.



**మహానందీశ్వర దంపతులకు కళ్యాణం**

మహానందిలో కొలువైన శ్రీ గంగ, కామేశ్వరీ దేవి సహిత శ్రీ మహానందీశ్వర స్వామి దంపతులకు మంగళవారం కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా సాగింది. ఆలయ వేద పండితులు బ్రహ్మశ్రీ చెండూరి రవిశంకర్ అవధాని ఆధ్వర్యంలో పండితులు, అర్చకులు స్వామి, అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించారు. గణపతి పూజ, పుణ్యాహవాచనం, మాంగల్య ధారణ, అక్షింతల సమర్పణ పూజలు వేద మంత్రాలతో చేయగా భక్తులు కళ్యాణాన్ని వీక్షించారు. కళ్యాణం అనంతరం భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

